www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం
15 జూన్ 2023, హైదరాబాద్
సంపుటి: 1, సంచిక: 235

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## కేసీఆర్.... 25 మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు

**బీఆర్ఎస్ మాదిరిగా రాజకీయ వ్యభిచారం బీజేపీ చేయదు**

- బీజేపీలోకి రావాలంటే పదవులకు రాజీనామా చేయాల్సిందే
- కాంగ్రెస్ ను జాకీపెట్టి లేపినా... లేచే పరిస్థితి లేదు.
- ధరణి బాధితులతో ఏకంగా బహిరంగ సభ నిర్వహించవచ్చు
- ధరణి వల్ల కేసీఆర్ కుటుంబమే లాభపడింది
- కేసీఆర్ వేసిన శిలాఫలాకాలతో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించొచ్చు
- 30 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ డబ్బులు పంపిణీ చేశారు
- కేసీఆర్ సర్కార్ కు రోజులు దగ్గరపడ్డాయి
- కుత్బుల్లాపూర్ బహిరంగ సభలో బండి సంజయ్



**హైదరాబాద్ - విశాలభారతి :** బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీని దెబ్బతీసేలా కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "బీజేపీ కార్పొరేటర్లు వారితో టచ్ లో ఉన్నారంటూ కేసీఆర్ కొడుకు అంటున్నడు... ఆయనకు తెల్వదేమో... మాతో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు'' అంటూ కౌంటర్ అటాక్ చేశారు. బీఆర్ఎస్ మాదిరిగా తాము రాజకీయ వ్యభిచారం చేయమని, ఇతర పార్టీల నుండి వచ్చే వాళ్లు పదవులకు రాజీనామా చేసిన తరువాతే బీజేపీలోకి తీసుకుంటామని చెప్పారు. ధరణి మంచి పోర్టల్ అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. ధరణి వల్ల కేసీఆర్ కుటుంబమే లాభ పడిందన్నారు. ఆ కుటుంబం లాక్కున్న మిగతా 2లో




## వీడిన మిస్టరీ

- శిరీషను చంపింది బావే..
- మరో స్నేహితుడితో కలిసి ఘాతుకం
- చెప్పిన మాట వినడం లేదని దారుణం

విశాలభారతి, హైదరాబాద్: నర్సింగ్ విద్యార్థిని శిరీష అనుమానాస్పద కేసును పోలీసులు చేధించారు. శిరీష ను హత్య చేసింది ఆమె బావ అనిల్ అతని స్నేహితుడు రాజు గా పోలీసులు తేల్చారు. మద్యం మత్తులో శిరీష బావ అతని ఫ్రెండ్ ఇద్దరూ కలిసి ఈ దారుణానికి పాల్పడినట్లు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శిరీష హత్య కేసును పోలీసులు ఛేదించారు. మొదటి నుండి ఆమె బావ చుట్టే కేసు తిరుగుతున్నప్పటికీ గత మూడు రోజులు గా అనిల్ పోలీసుల ఎదుట నోరు మెదపలేదు. చివరికి అనిల్ కాల్ డేటా ఆధారంగా విచారణ జరిపిన పోలీసులు.. అతని స్నేహితుడి ని సైతం అదుపు లోకి తీసుకొని విచారించారు. దీంతో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి.చెప్పిన మాట వినడం లేదని.. ఎప్పుడూ ఫోన్ చూస్తూ ఉంటుందని శిరీష తో బావ అనిల్ వాగ్వాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంలో మొబైల్ ఎక్కువగా వాడుతున్నావంటూ మరదలు శిరీష ను అనిల్ మందలించాడు. శిరీష కూడా తిరిగి అనిల్ తో వాగ్వాదానికి దిగింది. దీంతో శిరీష పై అనిల్ చేయిచేసుకున్నాడు. అనంతరం అతడు పరిగి వెళ్లిపోయాడు. ఫలితంగా

మిగతా 2లో




## లండన్‌లో హైదరాబాద్ యువతి హత్య

విశాలభారతి, హైదరాబాద్: హైదరాబాద్ కు చెందిన యువతి లండన్ లో హత్యకు గురైంది. తుర్కయాంజల్‌లోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన తేజస్విని రెడ్డి (27)పై బ్రెజిల్‌కు చెందిన యువకుడు కత్తితో దాడి చేసి చంపేశాడు. ఎంఎస్ చేసేందుకు లండన్ వెళ్లిన తేజస్విని.. బ్రెజిల్ యువకుడు, మరో ఇద్దరు స్నేహితులతో కలసి ఉంటోంది. ఈ క్రమంలో తేజస్వినితో పాటు ఆమె స్నేహితురాలిపై నిందితుడు దాడి చేశాడు. ఈ ఘటనలో తేజస్విని చనిపోగా స్నేహితురాలికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు నెలల క్రితమే తేజస్విని ఎంఎస్ పూర్తిచేశారు. త్వరలో ఆమె స్వదేశానికి రావాల్సి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితుడిని లండన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తేజస్విని మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి రప్పించాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధరణి వద్దంటే రైతుబంధు రాదా?

## ధరణి కంటే ముందే రైతుబంధు వ్యవస్థ విజయవంతం

- సీఎం అబద్ధపు ప్రచారంపై మండిపడుతున్న తెలంగాణ సమాజం
- రాజకీయ లబ్ధికే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- నేటికి భూముల క్రమబద్ధీకరణ కోసం తిరుగుతున్న రైతులు
- బీఆర్ఎస్ నేతల కబ్జా భూముల చట్టబద్ధత కోసమే ధరణి సిస్టం
- హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా.. పట్టించుకోని కేసీఆర్ సర్కార్
- ధరణి లావాదేవీలపై విచారణ జరగాల్సిందేనని డిమాండ్

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో :** కాంగ్రెస్, బీజేపీలకు కు ఓటు వేస్తే ధరణిని బంగాళఖాతంలో వేస్తారట. ధరణి లేకుంటే రైతుబంధు, రైతుబీమా ఆగిపోతది. ఆసరా అందదు అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గత కొంత కాలంగా చెబుతున్న మాట. ధరణి వద్దంటే.. రైతుబంధు రాదా? అని తెలంగాణ సమాజం సీఎం ను ప్రశ్నిస్తుంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో జరిగిన అనేక బహిరంగ సభల్లో ధరణి గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి.. దాని ద్వారా ప్రజలకు ఏం లాభం జరిగిందో ఎక్కడా చెప్పడం లేదు. పైగా ధరణితోనే అన్ని సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అబద్ధపు ప్రచారానికి తెరలేపారు.

మిగతా 2లో





## కేసీఆర్‌ను అసెంబ్లీలో చెట్టుకు ఉరేసినా తప్పులేదు

- దివాళా తీసిన కంపెనీకి ధరణి బాధ్యత
- విదేశీ కంపెనీ చేతుల్లోకి తెలంగాణ డేటా
- ధరణి లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ జరగాలి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ - విశాలభారతి :** సీఎం కేసీఆర్ ను అసెంబ్లీలో చెట్టుకు ఉరి తీసినా, గల్ఫ్ దేశాల్లో మాదిరిగా రాళ్లతో కొట్టిన తప్పు లేదు'' అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రైతులందరూ కేసీఆర్, కేటీఆర్ లను చెట్టుకు కట్టేసి.. రాళ్లతో కొట్టినా తప్పు లేదంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి మాటలు అనటానికి తాము ఏ మాత్రం భయపడటం లేదన్నారు. 75 ఏళ్లలో ఏ రాజకీయ పార్టీ, రాజకీయ నాయకుడు కేసీఆర్ మాదిరిగా దోపిడీకి పాల్పడలేదని ఆయన ఆరోపించారు. కేసీర్, కేటీఆర్ ఇద్దరూ సైబర్ నేరగాళ్ల మాదిరిగా ధరణి పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి బుధవారం గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. ధరణి పోర్టల్ తెలంగాణ ప్రజలకు జీవన్మరణ సమస్య గా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్ వెనకాల దొరలు, రాజులు ఉన్నారని, కేసీఆర్ దోపిడీ దొంగతనానికి అడ్డు అదుపులేకుండా పోయిందని ఆరోపించారు. ధరణి దోపిడీపై శోధిస్తున్నా కొద్ది కొత్త విషయాలు బయటపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం దగ్గర ఉండాల్సిన రెవెన్యూ రికార్డులను ధరణి పేరుతో పూర్తిగా ప్రయివేటు కంపెనీ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కు కట్టబెట్టారు. రాష్ట్రంలో భూ లావాదేవీలన్ని ధరణి పోర్టల్ ద్వారా ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ నిర్వహిస్తోంది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ వాస్తవానికి దివాళా తీసిన కంపెనీ. గతంలో రూ.90 వేల కోట్ల అప్పులు చేసి బ్యాంకులను నిండా ముంచింది. దివాళా తీసిన కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది రాష్ట ప్రభుత్వం చేసిన మొదటి తప్పుని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్..ధరణి నిర్వహణ కోసం సబ్సిడరీ మిగతా 2లో



## షా.. వస్తలేరు

- తెలంగాణ టూర్ క్యాన్సల్
- ఖమ్మం సభ రద్దు
- బీజేపీ శ్రేణుల నైరాశ్యం
- బిపోర్ జాయ్ తుపాన్ నేపథ్యంలో నిర్ణయం

02

## వారాహి యాత్రలో అపశ్రుతి



**తొలిరోజే ఒకరి మృతి**

**విశాలభారతి, ఏపీ:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర ప్రారంభం రోజే అపశృతి చోటుచేసుకుంది. కాకినాడ జిల్లా కత్తిపూడిలో జరిగిన సభకు భారీ సంఖ్యలో అభిమానులు తరలిరాగా ఓ యువకుడు పవన్ కళ్యాణ్‌ను చూసేందుకు లైట్ స్టాండ్ ఎక్కాడు. అక్కడి నుంచి పట్టుతప్పి ట్రాన్స్ ఫార్మర్ పై పడటంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఈరోజు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో పూజల అనంతరం ప్రారంభమైంది. ఆ తర్వాత అక్కడి నుంచి పవన్, జనసేన శ్రేణులు సభ నిర్వహించే కత్తిపూడి వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. కత్తిపూడిలో సాయంత్రం సభ ప్రారంభం కాగా పవన్ కళ్యాణ్ ను చూసేందుకు మిగతా 2లో

# వైద్యులు గొప్పోళ్లు

- ప్రభుత్వ దవాఖానాల్లో ఎంతో సేవ చేస్తున్నారు
- గాంధీ డాక్టర్లు కరోనా రోగుల్ని కాపాడారు
- తెలంగాణ ప్రభుత్వం వైద్యులను గౌరవిస్తుంది
- సీఎం కేసీఆర్.. నిమ్స్ ఆధునీకరణ పనులు



**విశాలభారతి, హైదరాబాద్:** అప్పు ఇచ్చేవారు, వైద్యులు ఉండే ఊరిలోనే నివాసం ఉండాలనే సుమతీ శతక పద్యాన్ని గుర్తు చేశారు సీఎం కేసీఆర్. నిమ్స్ లో దశాబ్ది బ్లాక్ శంకుస్థాపన అనంతరం సభలో మాట్లాడిన ఆయన.. వైద్యుల గొప్పదనాన్ని వివరించారు. ఎంత చేసినా వైద్యారోగ్యశాఖకు సహజంగా విమర్శలే ఎక్కువగా ఉంటాయని, ప్రశంసలు తక్కువని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో సామర్థ్యానికి మించి రోగులు వచ్చినా డాక్టర్లు వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు ఆస్పత్రులు చేతులెత్తేసినా కరోనా రోగులను గాంధీ వైద్యులు కాపాడారని గుర్తుచేశారు. అందుకే తమ ప్రభుత్వం వైద్యులను గౌరవిస్తుందని, మూరుమూల ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు అందిస్తోందని చెప్పారు. గతంలో దవాఖానల్లో 30 శాతం మాత్రమే కాన్పులు జరిగేవని, ఇప్పుడు 70 శాతానికి పెరిగాయన్నారు సీఎం కేసీఆర్. 2014లో వైద్యరంగానికి బడ్జెట్ లో రూ.2001 కోట్లు కేటాయించామని, 202324 నాటికి అది రూ.12,367 కోట్లకు చేరిందని వెల్లడించారు సీఎం కేసీఆర్. ప్రస్తుతం మనం మిగతా 2లో

# ధరణి వద్దంటే.. రైతుబంధు రాదా?

మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్ష నేతలు తాము అధికారంలోకి వస్తే, ధరణి వ్యవస్థను రద్దు చేస్తామని చెబుతున్నారు, ఈ వ్యవస్థ రద్దవుతే మీకు రైతుబంధు, రైతు బీమా రాదంటూ ముఖ్యమంత్రి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ మేధావులు మండిపడుతున్నారు. సీఎం హోదాలో ఇలా అబద్ధపు ఆరోపణలు చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు.

**రైతుబంధుతో ముడి పెట్టడం ఎందుకు**

రైతుబంధు 2018లో ప్రారంభం అయిన నాడు ధరణి అనే వ్యవస్థ లేని విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. 2018 నుండి 2022 వరకు రైతుబంధు నిధులు ప్రతి రైతు ఖాతాల్లో జమ అయ్యాయని, ఆ వ్యవస్థ విజయవంతంగా అమలు జరుగగా.. ధరణిని రైతుబంధుతో ముడి పెట్టడం ఎందుకని వారు ముఖ్యమంత్రిని నిలదీస్తున్నారు.

**నిషేధిత జాబితాలో 22 లక్షల ఎకరాలు..!**

ఇదిలా ఉండగా, ధరణి వ్యవస్థను అధికార పార్టీ దుర్వినియోగం చేస్తుందని, స్వలాభం కోసమే బీఆర్ఎస్ నేతలు కబ్జా భూములను కొట్టేశారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వం నిషేధిత జాబితాలో ఉంచిందని వారు గుర్తు చేస్తున్నారు. ఈ 20 లక్షల మంది బాధితులు తమ భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, వీళ్ల బాధలు ప్రభుత్వ పెద్దలకు పట్టడం లేదని మండిపడుతున్నారు.

**ధరణిలోని లోపాలను ఎందుకు సరిచేయడం లేదు**

ధరణి వచ్చాక తమ భూముల వివరాలు గల్లంతు కాగా, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి వేజారి రెండు నెలల క్రితం కరీంనగర్ మండలం ఖాజీపూర్




గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. సాక్షాత్తు కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలోనే మరో రైతు ఆత్మహత్య ప్రయత్నం చేయడం ధరణితో భూమి సమస్యలు తీరలేదని స్పష్టమవుతుంది. మరోవైపు రైతులను ఆత్మహత్యల వైపు ప్రేరేపిస్తున్న ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఎందుకు సరిచేయడం లేదని తెలంగాణ మేధావులు, ప్రతిపక్షాల నేతలు ప్రశ్నిస్తున్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులకు, దళితులకు, వివిధ ఘటనలోని బాధితులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములు నిషేధిత జాబితా కిందకు ఎందుకు వచ్చాయని, ఇందులో అధికార పార్టీ నేతలు కుట్రలు మీద విచారణ జరగాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

**హైకోర్టు అనేక ఉత్తర్వులు ఉల్లంఘన..!**

1958కి పూర్వం అసైన్ చేసిన భూములను నిషేధిత జాబితాలో ఉంచరాదని హైకోర్టు అనేక ఉత్తర్వులు ఇచ్చినా, అలా జరిగితే కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినా, ప్రభుత్వం ఆ భూములను నిషేధిత జాబితాలోకి తీసుకువచ్చిందని గుర్తుచేస్తున్నారు. ధరణిలో రైతులు సమస్యలు ఎదుర్కొంటే సవరించే అధికారం కలెక్టర్ల వద్ద ఉన్నప్పటికీ, వారు వాటిని ఉపయోగించకుండా, దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని, ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే వారు అలా న్యాయబద్ధం కాకుండా వ్యవహారిస్తూ.. రైతులను సమస్యలకు గురిచేస్తున్నారని మండిపడుతున్నారు.

**ప్రజలే బుద్ధి చెబుతరు**

ధరణి సమస్యలు ప్రతి గ్రామంలో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ధరణితో ఇబ్బందులు పడుతున్నారని, ధరణి సమస్యలు ప్రజలకు అర్థం అయితే వారు తిరుగుబాటుకు సిద్ధమవుతారని, వచ్చే ఎన్నికల్లో ధరణి తెచ్చి వేల ఎకరాల భూములను కబ్జా చేసిన బీఆర్ఎస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కేసీఆర్.... 25 మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికే ధరణి తెచ్చారని, "ధరణి బాధితులతో ఏకంగా బహిరంగ సభ నిర్వహించవచ్చు" అంటూ ఎద్దేవా చేశారు. మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి, పేదలకు అందించిన సంక్షేమ పథకాలపై వాస్తవాలను తెలియజేసేందుకు మహజన్ సంపర్క్ అభియాన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ బహిరంగ సభలు ఉంటాయని అన్నారు. కమీషన్లు దండుకునేందుకు, భూ దందాలు చేసుకునేందుకు నియోజకవర్గాల కార్యాలయాలను బీఆర్ఎస్ పార్టీల నేతలు ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ కార్యాలయాలు ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల తరపున పోరాటాలకు వేదికగా మారుతున్నాయని తెలిపారు. మోదీ పాలన ఫలాలు కోట్ల మందికి... మోదీ పాలనలో 80 కోట్ల మంది మూడేళ్లుగా ఉచితంగా రేషన్ అందిస్తున్నామని వివరించారు. 12 కోట్ల మందికి స్వచ్ఛభారత్ కింద టాయిలెట్లు నిర్మించారని, 10 కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, 3 కోట్ల మందికి పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు నిర్మించారని అన్నారు. 48 కోట్ల మందికి జన్ ధన్ యోజన కింద జీరో బ్యాలెన్స్ తో ఖాతాలతో రూ.25 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయని, 2 లక్షల కోట్ల సేవింగ్స్ ఉన్నాయని అన్నారు. ఆరోజు ఖాతాలు ఓపెన్ చేస్తే డిజిటల్ ఖాతాలను మహిళలు ఏలా మెయింటెనెన్స్ చేస్తారని కాంగ్రెస్ నేతలు హేళన చేశారని, ఈరోజు మహిళలే స్వయంగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా విజయవంతంగా లావాదేవీలు చేస్తున్నారని తెలిపారు.

**కేసీఆర్ చేస్తుందేమిటి. ?**

ఎన్నికలకు ముందు జగద్గిరిగుట్టలో ఆర్టీసీ డిపో, ప్రభుత్వ కాలేజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని, ఇక్కడ మంజూరైన 100 పడకల ఆసుపత్రిని టీఆర్ఎస్ వాళ్ల ఆసుపత్రులు నడవవని అల్వాలకు తరలించారన్నారు. మినీ ఇండియా లాంటి కుతుబుల్లాపూర్ లో ఒక్క వ్యక్తికైనా న్యాయం జరిగిందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే



పక్కదోవ పట్టించేలా బీజేపీ కార్పొరేటర్లు మాతో టచ్ లో ఉన్నారంటూ కేటీఆర్ అంటున్నడని మండిపడ్డారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారనే విషయం ఆయనకు తెల్వదేమోనని అన్నారు. మీ లాగా తాము రాజకీయ వ్యభిచారం చేయదల్చుకోలేదని, బీజేపీలోకి రావాలంటే పదవులకు రాజీనామా చేయాల్సిందేనని అన్నారు.

**కాంగ్రెస్ ఎంతకీ లేవదు..**

కాంగ్రెస్ ను జాకీ పెట్టి లేపినా, లేవదని అసలు తెలంగాణలో కాంగ్రెస్ లేదన్నారు. ఉపఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు చేసుకున్న ఘనత కాంగ్రెస్ దెనన్నారు. అటు ఇటు కానోడు సంసారం చేస్తాడని, డిపాజిట్లు నిలుపుకోలేని కాంగ్రెస్ రాష్ట్రంలో ఎలా ప్రత్యామ్నాయం అవుతుందన్నారు. ఢిల్లీలో బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఢిల్లీలో ఒక్కటై. రాష్ట్రపతి అభ్యర్థి ముర్మును ఓడగట్టేందుకు కుట్ర చేశాయన్నారు. కాంగ్రెస్ నుండి గెలిచిన నాయకులంతా పోస్ట్ పెయిడ్ నాయకులని, గెలవకపోయినా బీఆర్ఎస్ లోకి వెళ్లే నేతలంతా ప్రీపెయిడ్ నేతలన్నారు. అట్లాంటి కాంగ్రెస్ ను నామరూపాల్లేకుండా చేసే పార్టీ బీజేపీయే అన్నారు. బరాబర్ హిందుత్వం గురించి మాట్లాడతా..

భాగ్యలక్ష్మీ వద్దకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు వెళ్లేలా చేసిన ఘనత బీజేపీదేనని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడగట్టేందుకు బీజేపీ పో

**తెలంగాణలో బిజెపికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి..**

తెలంగాణలో బీజేపీకి ఒక్కసారి అవకాశమివ్వండి. కుత్బుల్లాపూర్ లో బీజేపీని గెలిపించండి. దేశంలో ఏర్పడేది నరేంద్ర మోదీ ప్రభుత్వమే. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే రూ. 5 లక్షల కోట్ల అప్పు తీరుతుంది. ఫస్ట్ నాడే జీతాలొస్తాయి. అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోంది. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తాం. పీజు రీయంబర్స్ మెంట్ నిధులు సక్రమంగా చెల్లిస్తాం. ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను ఆధునీకరిస్తాం. ఆరోగ్యశ్రీ బకాయిలన్నీ చెల్లిస్తాం. ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. బీజేపీకి 5 నెలల టైమివ్వండి. ప్రజలను అరిగోస పెడుతున్న కేసీఆర్ సర్కార్ ను సాగనంపుతాం. అవినీతి పరులను కూకటి వేళ్లతో పెకిలించివేస్తాం. అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేల సంగతి చూస్తామని స్పష్టం చేశారు.

రాడుతోందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రాని 30 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ డబ్బులు పంచుతున్నాడని ఆరోపించారు. "ధరణి మంచి పోర్టల్ అని కేసీఆర్ చెబుతున్నడు.. దానివల్లే రైతు బంధు వస్తోందని కేసీఆర్ అంటున్నడు.. 2018 నుండే రైతు బంధు ఇస్తున్నవ్ కదా.. ధరణి ఈ మధ్య తెచ్చిన పోర్టల్. దానికి దీనికి ఏం సంబంధం? కేసీఆర్ కుటుంబం మాత్రమే ధరణివల్ల లాభపడ్డది. కబ్జా చేసిన భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికే ధరణి వారికి ఉపయోగపడుతోంది. ధరణి బాధితులతో ఏకంగా బహిరంగ సభ నిర్వహించవచ్చు." అంటూ ఎద్దేవా చేశారు.

# కేసీఆర్‌ను అసెంబ్లీలో చెట్టుకు ఉరేసినా తప్పులేదు

మొదటి పేజీ తరువాయి

కంపెనీ టెర్రాసిస్ టెక్నాలజీస్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసింది. ఇందులో 52.26 శాతం వాటాను టెర్రాసిస్ కంపెనీ ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ కంపెనీకి రూ.1275 కోట్లకు 2021, నవంబర్ 25న అమ్ముకుంది. కొనుగోలు చేసే కంటే ఒక నెల ముందు మాత్రమే ఫాల్కన్ కంపెనిని 2021, అక్టోబర్లో ప్రారంభించారు. ఇప్పుడు టెర్రాసిస్ కంపెనీ 99 శాతం వాటా ఫాల్కన్ కంపీనికి ఇచ్చేసింది. ఇప్పుడు ఇందులోకి శ్రీధర్ రాజు చేరారు. దాంతో ధరణి పోర్టల్ పూర్తిగా శ్రీధర్ రాజు చేతుల్లోకి వెళ్ళిపోయింది. "ప్రజల భూముల వివరాలన్నింటినీ ప్రైవేటు సంస్థ చేతిలో పెట్టారు. ఐఎల్ఎఫ్ సంస్థలో ఫిలిప్పీన్‌కు చెందిన కంపెనీల పెట్టుబడులు ఉన్నాయి. ప్రజల భూముల వివరాలన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని నేను మొదటి నుంచి చెబుతున్నా. ధరణి నిర్వహణపై ఐఎల్ఎఫ్ సంస్థతో రూ.150కోట్లకు ఒప్పందం చేసుకున్నారు. ఐఎల్ఎఫ్ సంస్థకు చెందిన 99శాతం వాటాను టెరాలసిస్ టెక్నాలజీస్ అనే సంస్థ కొనుగోలు చేసింది. 70లక్షల భూ యజమానుల వివరాలను ఐఎల్ఎఫ్ సంస్థకు విక్రయించారు" అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. "శ్రీధర్ రాజుకు, కేటీఆర్‌కు ఉన్న సంబంధం ఏమిటని నేను ప్రశ్నించడం లేదు. సత్యరామలింగరాజు కుమారులకు శ్రీధర్ రాజుకు ఉన్న సంబంధం ఏమిటని నేను ప్రశ్నించడం లేదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మూడేళ్లు కష్టపడి రూపొందించిన అంటున్నారు. కానీ కేసీఆర్ అసలు సిగ్గుందా? ఒడిశా ప్రభుత్వం 2008లో ఈధరణి పేరుతో ఈ ప్రాజెక్టు లాంచ్ చేసింది. దీన్ని నిర్వహణను కూడా ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కు అప్పగించింది. ధరణి పోర్టల్ ను ఉపయోగిస్తే... అంతా తప్పుల తడకగా ఉందని కాగ్ రిపోర్టు ఇచ్చిందని రేవంత్ చెప్పారు. ధరణితో నష్టం వచ్చిందని కాగ్ రిపోర్ట్ లో పేర్కొన్నారని వివరించారు. ఒడిశాలోనూ ILFS సంస్థే ధరణిని నిర్వహించిందని, అలాంటి సంస్థతో కేసీఆర్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని వ్యాఖ్యానించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేయాలని కాగ్ చెప్పింది. ఇంత జరిగితే కేసీఆర్ తానే అద్భుతాలు చేసి ధరణిని సృష్టించినట్టు చెప్పారని ఎద్దేవా చేశారు. ధరణిలో ఇప్పటివరకు 25 లక్షల లావాదేవీలు జరిగాయి. తద్వారా రూ.50వేల కోట్ల లావాదేవీలు జరిగాయని అంచనా. ఇవన్నీ ప్రభుత్వ ఖాతాలోకి వెళ్లడం లేదు. ఇవన్నీ శ్రీధర్ రాజు కంపెనీ ఖాతాలోకి వెళుతున్నాయి. ఇక్కడే అసలు మతలబు ఉంది. రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే తిరిగి డబ్బులు రావడం లేదు. మక్తల్ కు చెందిన ఆంజనేయులు గౌడ్ ఒక ఉదాహరణ. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకొని ఐదు లక్షల రూపాయలు చెల్లించాడు. కానీ రిజిస్ట్రేషన్ రోజున వెళ్లకపోవడంతో రిజిస్ట్రేషన్ కాలేదు. సంబంధిత వర్గాలను అడిగే రిఫండ్ చేశామని సమాధానం ఇస్తున్నారు. వాస్తవానికి ఆన్లైన్లో మాత్రం డబ్బులు రిఫండ్ కాలేదు. ఇలా ఎన్ని వందల కోట్లు కంపెనీ ఖాతాలోకి వెళుతున్నాయి? అసలు ఆ డబ్బులు ప్రభుత్వానికి చేరుతున్నాయా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

ధరణిలో లావాదేవీల్లో భాగంగా సేకరించే ఆధార్, పాన్ వివరాల సమాచారం దేశాలు దాటి వెళుతోంది. డేటా ప్రైవసీ ప్రకారం దేశ పౌరుల డేటాను విదేశీయులు యాక్సెస్ చేయడానికి వీల్లేదు. ధరణి దోపిడీని మేం బయట పెడితే.. కేసీఆర్ కల్లు తాగిన కోతిలా ఎగురుతున్నారనీ పేర్కొన్నారు. ధరణి ద్వారా జరిగిన లావాదేవీలతో వచ్చిన రూ.50 వేల కోట్లలో రూ. 40 వేల కోట్లు ప్రభుత్వానికి వెళ్లాయని కొంత మంది అధికారులు చెబుతున్నారు. ఇది వాస్తవమా.. అవాస్తవమా విచారణ చేపట్టాలి అని ఆయన డిమాండ్ చేశారు. ధరణిలో జరిగిన 25 లక్షల లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ జరగాలి అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.



తక్షణమే ధరణి లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం కాగ్ నివేదిక కోరాలని కిషన్ రెడ్డి గారిని డిమాండ్ చేస్తున్నా అన్నారు. భారతీయుల డేటాను ఇతర దేశాలకు ఇచ్చినందుకు.. సంబంధిత అధికారులను క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని కోరారు. ధరణి పోర్టల్ సింపుల్ సాఫ్ట్ వేర్ కాదన్నారు. దోపిడీ చేసేందుకే ధరణి తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. దీనిపై విచారణ సంస్థలకు ఫిర్యాదు చేస్తాం.... అవసరమైతే కోర్టు తలుపు తడతాం. దోపిడీ బయటపడుతుందనే నా ఆరోపణలపై కేసీఆర్ తీవ్రంగా స్పందిస్తున్నారు. అందుకే కేసీఆర్ రైతులను, ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ధరణిలోపాలు లేకుంటే కోర్టు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దోషిగా నిలబడింది? 33 రకాల తప్పులు ఉన్నట్లు నవీన్ మిట్టల్ హైకోర్టు ముందు ఎందుకు ఒప్పుకున్నారు అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ధరణి మాస్టర్ కీ శ్రీధర్ రాజు దగ్గర ఉంది. తెలంగాణ భూమిలన్నీ ఆంధ్రా శ్రీధర్ రాజుకు కట్టబెట్టారు. శ్రీధర్ రాజు ఏ యువరాజుకు దగ్గరి వాడో తేలాలి. చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. లక్షల కోట్ల దోపిడీ జరుగుతున్నా కేంద్రం కేసీఆర్ పై ఎందుకు విచారణకు అదేశించడంలేదు? దీని వెనక ఏ గూడుపుఠానీ ఉందో కేంద్ర పెద్దలే చెప్పాలి అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఓఆర్ఆర్ టెండర్ వ్యవహారంలో అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసులపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. "అరవింద్ కుమార్ లీగల్ నోటీసులను రిజిస్టర్ పోస్టు లేదా పర్సన్ ద్వారా నాకు పంపాలి.. కానీ పబ్లిక్ డొమైన్ లో ఎలా పబ్లిష్ చేస్తారు... మీడియాకు ఎలా రిలీజ్ చేస్తారు? ఉద్దేశపూర్వకంగానే అరవింద్ కుమార్ నా ప్రతిష్ఠను తగ్గించేలా వ్యవహరించారు. రాజకీయంగా ఇతర పార్టీలకు లాభం చేకూరేలా ప్రవర్తించారు" అని అరవింద్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓఆర్ఆర్ సగ భాగం వరకు నా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఓఆర్ఆర్ టెండర్ ను ప్రైవేట్ సంస్థకు అప్పగించే ప్రక్రియ ఎన్నో అనుమానాలకు తావిచ్చింది. తక్కువ ధరకే టెండర్ కట్టబెట్టడం, ఎన్ హెచ్ఎఐ నిబంధనలను పట్టించుకోకపోవడం, ఐఏఎస్ అధికారి స్థానంలో రిటైర్డ్ అధికారితో టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం వంటి సందేహాలకు అరవింద్ కుమార్ సమాధానం ఇవ్వలేదన్నారు రేవంత్ రెడ్డి. ఒక ప్రజాప్రతినిధిగా నేను సందేహాలకు సమాధానం ఇవ్వకపోగా రాజకీయ నాయకుడిగా మాదిరిగా వ్యవహరించారు. 1968 ఇండియన్ సర్వీసెస్ రూల్స్ మేరకు ఒక ప్రజాప్రతినిధితో ఒక అధికారి వాడని భాషను అరవింద్ ఉపయోగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. క్రిసిల్ నివేదిక, మేజర్స్ నివేదిక, టెండర్ బేస్ ప్రైస్, గత మూడేళ్లుగా నెలనెలా ఓఆర్ఆర్ ఆదాయం వివరాలను వెల్లడించాలని రేవంత్ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీహరి రావు**

నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూచాడి శ్రీహరి రావు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువాకప్పి శ్రీహరి రావును పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కచ్చితంగా నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తుందని దీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో గెలవడం ఎంత ముఖ్యమో నిర్మల్ నియోజకవర్గంలో గెలవడం అంతే ప్రాధాన్యతగా తీసుకుంటామన్నారు. తెలంగాణ ప్రజలకు ఏకైక నాయకురాలు సోనియాగాంధీ అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. పార్టీలోకి వచ్చిన శ్రీహరిరావుకు సాదర స్వాగతం పలుకుతున్నానన్నారు. నిర్మల్ జిల్లా నుంచి కాంగ్రెస్ కుటుంబంలో చేరిన వారికి సముచిత గౌరవం, స్థానం దక్కుతుందన్నారు. అలాగే పార్టీ గెలుపు కోసం పనిచేసేవారికి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కొందరు పార్టీ వీడితే నాయకులే ఉండరన్నట్లు వ్యవహరించారని, కానీ అంతకంటే బలమైన నాయకులు పార్టీలోకి వచ్చారని తెలిపారు. ఇంద్రకరణ్ రెడ్డి మంత్రిగా ఉన్నా నిర్మల్ లో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించలేకపోయారని మండిపడ్డారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి తాను సవాల్ విసురుతున్నానని.. ఏ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టించారో ఆ గ్రామంలో బీఆరెఎస్ ఓట్లు అడగాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టిన ప్రాంతాల్లో తాము ఓట్లు అడుగుతామన్నారు. ఇందుకు ఇంద్రకరణ్ రెడ్డి సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ మోసాన్ని భరించే ఓపిక తెలంగాణ ప్రజలకు లేదన్నారు. తెలంగాణ సమాజం తిరగబడే సమయం ఆసన్నమైందన్నారు. కేసీఆర్ చేతిలో మోసపోయిన వారి జాబితాలో శ్రీహరి రావు మొదట్లో ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, నిర్మల్ జిల్లాను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 10కి కనీసం 8 సీట్లు గెలిపించుకోవాలని సూచించారు. ఒక నిశ్శబ్ద విప్లవం, ఒక తుఫాన్ రాబోతుందన్నారు. తలుపు తడితే చాలు ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి, ప్రజలకు మధ్య యుద్ధం జరగబోతోందన్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బండకేసి కొడతారని రేవంత్ రెడ్డి విమర్శించారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన నోముల ప్రకాష్ గౌడ్**

సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నోముల ప్రకాష్ గౌడ్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువాకప్పి ప్రకాష్ గౌడ్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకాష్ గౌడ్ సేవలను ఉపయోగించుకుని వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. గ్రేటర్ లో సెల్ఫీలు దిగే వారు, సెల్ఫ్ డబ్బాలు కొట్టుకునేవారు ఎక్కువయ్యారు అని బీఆర్ఎస్ నాయకులను ఎద్దేవా చేశారు. కేటీఆర్, దానం నాగేందర్ ను సూటిగా ప్రశ్నిస్తున్నా.. గ్రేటర్ లో మెట్రో నిర్మించింది కాంగ్రెస్ కాదా? అంతర్జాతీయ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు చేసిందేం లేదని విమర్శించారు. మూసీని కూడా కబ్జాలు చేసిన ఘనత బీఆరెస్ నాయకులది అన్నారు. కాలువలో పడి పిల్లలు చనిపోతే పట్టించుకునే దిక్కు లేదు. నగరం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు భావిస్తున్నారు అని అన్నారు. ప్రజలు సిద్ధంగా ఉన్నారు.. కార్యకర్తలు బస్తీ బాట పట్టి ప్రజలకు చేరువ కావాలి. కాంగ్రెస్ ను గెలిపించి పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామన్నారు. జంట నగరాల నుంచి అత్యధిక ఎమ్మెల్యేలను గెలిపించి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.



## వైద్యులు గొప్పోల్లు

మొదటి పేజీ తరువాయి

550 టన్నుల ఆక్సిజన్ ను సొంతంగా ఉత్పత్తి చేసుకుంటున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో కరోనాను మించిన వైరస్ లు వస్తాయని నిపుణులు హెచ్చరించారని, వైద్యరంగం బలంగా ఉంటే తక్కువ నష్టంతో ఆ విపత్తులను ఎదుర్కోవచ్చని అన్నారు కేసీఆర్. అందుకే వైద్యరంగాన్ని రాష్ట్రంలో బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. వైద్యానికి మానవ జీవితానికి ఎడతెగని సంబంధం ఉందని అన్నారు సీఎం కేసీఆర్. మానవజాతి ఉన్నంత కాలం వైద్యులు ఉంటారని చెప్పారు. పిల్లల పెరుగుదలలో సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్నామని చెప్పారు. వీటి ద్వారా సంపూర్ణ పోషకాలు అందడం వల్ల ఒక తరం ఆరోగ్యకరంగా ఉంటుందని వెల్లడించారు. గతంలో ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ వంటి ఆస్పత్రులే అందరికీ దిక్కుగా మారేవని, ఇప్పుడు వరంగల్ లో ప్రపంచంలోనే అద్భుతమైన హెల్త్ సిటీని కడుతున్నామని చెప్పారు కేసీఆర్. హైదరాబాద్‌లో మరో 4 ఆస్పత్రులు కడుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు.

## వీడిన మిస్టరీ

మొదటి పేజీ తరువాయి

మనస్తాపానికి గురైన శిరీష రాత్రి 10 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. దీంతో శిరీష ఇంట్లో నుంచి వెళ్ళిపోయిందని ఆమె సోదరుడు శ్రీను.. అనిల్ కు ఫోన్ చేసి చెప్పాడు. అప్పటికే తన మిత్రుడితో కలిసి ఫుల్ గా మద్యం సేవించిన అనిల్.. మరో బీరు తీసుకొని ఫ్రెండ్ తో కలిసి కాడ్లాపూర్ బయలుదేరాడు. ఊరు శివారు లో ఉన్న మైసమ్మ గుడి దగ్గర శిరీష కనిపించడంతో ఆగ్రహం తో ఎందుకు బయటకు వచ్చావని ప్రశ్నించాడు. శిరీష కూడా ధీటుగా సమాధానం ఇవ్వడంతో అనిల్.. శిరీష ను కొట్టాడు. అనంతరం అతని ఫ్రెండ్ రాజు శిరీష ను అక్కడే ఉన్న కుంట వైపు లాకెళ్ళి వెంటతెచ్చుకున్న బీరు బాటిల్ తో తల పగల గొట్టి ఆమె కళ్ళల్లో గుచ్చినట్లు సమాచారం! ఈ సందర్భంగా తన ను వదిలేయండి అంటూ శిరీష ఎంత ప్రదేయపడ్డా వదల్లేదని మోకాలు లోతు నీళ్ళున్న కుంట లో ఆమెను ఇద్దరు కలిసి విసిరేసినట్లు తెలిసింది. ఆ నీటి లో ఊపిరాడకుండా శిరీష చనిపోయే వరకు ఆమె దేహం పై అనిల్ ఫ్రెండ్ నిలుచున్నట్లు తెలుస్తోంది.



# వారాహి యాత్రలో అపశ్రుతి

మొదటి పేజీ తరువాయి

వేలాది సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. కొందరు అభిమానులు పవన్ కళ్యాణ్ ను దగ్గర నుంచి చూసేందుకు గోడలు, మిద్దెలు ఎక్కారు. ఓ యువకుడు సభ వద్ద ఏర్పాటుచేసిన లైట్ స్టాండ్ పైకెక్కాడు. ఆ లైట్ స్టాండ్ ట్రాన్స్ ఫార్మర్ ఆనుకొని ఉంది. అయితే లైట్ స్టాండ్ పై నిల్చున్న యువకుడు పట్టుతప్పి ట్రాన్స్ ఫార్మర్ పై పడ్డాడు. దీంతో విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన యువకుడు ఎవరనేది తెలుసుకునే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారు. వారాహి యాత్ర ప్రారంభమైన తొలి రోజే అపశృతి జరిగి ఒక యువకుడు మృతి చెందడంతో పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి. పవన్ కళ్యాణ్ ని చూడటానికి వచ్చే అభిమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలు, గోడలు, మిద్దెలు ఎక్కవద్దని జనసేన నాయకులు సూచిస్తున్నారు.

# షా.. వస్తలేరు

**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో నిర్వహించాల్సిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన రద్దు అయ్యింది. బిపోర్ జాయ్ తుపాను కారణంగా సహాయక చర్యలు పర్యవేక్షించాల్సి ఉండటంతో అమిత్ షా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ రాత్రి హైదరాబాద్ కు చేరుకోవాల్సి ఉంది. రేపు ఉదయం 10 గంటలకు తెలంగాణకు చెందిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులతో భేటీ, అనంతరం ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో అమిత్ షా పాల్గొనాల్సి ఉంది.

తుపాను కారణంగా అమిత్ షా తన పర్యటన రద్దు చేసుకోవడంతో ఈ రెండు కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా పడినట్లు బీజేపీ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. రేపటి సభకు జరుగుతున్న ఏర్పాట్లను నిలిపివేయాల్సిందిగా నిర్వాహకులను బీజేపీ నాయకులు కోరారు. హైదరాబాద్ కు రాకపోయినప్పటికీ రేపటి ఖమ్మం సభకు అయిన నేరుగా హాజరుకావాలని రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆయన ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదని సమాచారం.

బిపోర్ జాయ్ తుపాను ముంచుకు వస్తున్న నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కారణంగానే తెలంగాణ పర్యటనను వాయిదా వేసుకున్నారు. మళ్లీ అమిత్ షా రాష్ట్ర పర్యటనకు వస్తారని, ఆ వివ



రాలను త్వరలోనే వెల్లడిస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.

బీఆర్ఎస్ మాజీ నేతలు పొంగులేటి, జూపల్లిలను బీజేపీలో చేర్చుకునేందుకు ఈటల రాజేందర్ సహా పలువురు నేతలు తీవ్రంగా ప్రయత్నించారు. పలు దఫాలు వారితో చర్చలు జరిపారు. అయినప్పటికీ ఆ ఇద్దరు నేతలు కాంగ్రెస్ లో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఖమ్మంలో బీజేపీకి బలం లేకపోవడం వల్లే పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో రేపటి ఖమ్మం సభను విజయవంతం చేసి ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని బీజేపీ నాయకులు భావించారు. ఇప్పుడు అమిత్ షా పర్యటన వాయిదా పడటంతో ఆ పార్టీ శ్రేణులు ఢీలాపడ్డాయి.

# వైద్య రంగంలో అగ్రగామి తెలంగాణ

- ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు
- పాలకుర్తి లో 50 పడకల హాస్పిటల్ ప్రతిపాదనకు అప్ గ్రేట్
- వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి



**విశాలభారతి - పాలకుర్తి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం పాలకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పోస్ట్ మార్టం గదిని ప్రారంభించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గర్భిణీలలో పోషక ఆహార లోపం, రక్త హీనత లేకుండా కాపాడేందుకు కే.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. కెసిఆర్ కిట్ లను అందచేశారుప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను, ఎన్ సిడి కిట్ లను పరిశీలించి అలాగే బీపీ ఆపరేటర్ల ను ఆయా సబ్ సెంటర్ల ఏఎన్ఎంలకు పంపిణీ చేశారు.ఆ తర్వాత ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ" వైద్య రంగంలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ దిశగా తీసుకెళ్ళడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగతున్నది. ముఖ్యమంత్రి కే.సి.ఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగినది.నీతి ఆయోగ్ విడుదల చేసిన 2021 హెల్త్ ఇండెక్స్ లో ఓవరాల్ ర్యాంకింగ్స్ లో తెలంగాణ 3 వ స్థానంలో పురోగతిలో మొదటి స్థానంలో వ్యాక్సినేషన్ ప్రసవాల పురోగతిలో టాప్ లో నిలిచింది.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళశాల కూడా ఇవ్వనప్పటికీ ఆరోగ్య తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కే.సి. ఆర్ అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరీ చేసి పనులు పురోగతిలో ఉన్నవి. వరంగల్ లో 24 అంతస్తులతో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం 11 వందల కోట్ల ఖర్చుతో నిర్మించడం జరుగుతున్నది.నూతనంగా ఏర్పడిన జనగాం జిల్లాలో మెడికల్ కళాశాల మంజూరీ చేసి రూ.18 కోట్ల 70 లక్షలతో నిర్మాణ పనులు జరుగుచున్నాయి.మన పాలకుర్తి ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పాలకుర్తి లో 33 లక్షల ఖర్చుతో మార్చురీ భవనము ప్రారంబించుకున్నము అన్నారు,తెలంగాణ ప్రభుత్వం జూన్ 2, 2017 న కే.సి.ఆర్ కిట్ కార్యక్రమమును ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది.పాలకుర్తి నియోజకవర్గంలో 13 వేల 965 మంది లబ్దిదారులకు కే.సి. ఆర్ కిట్లతో పాటు 17 కోట్ల 58 లక్షల రూపాయలు నగదు అందజేయడం జరిగింది.కంటి వెలుగు కార్యక్రమము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమమును ప్రతిష్టాత్మకంగా 2018 ఆగష్టు 15న ప్రారంభించింది.కంటి వెలుగు ద్వారా మన నియోజకవర్గంలో కంటి పరీక్షలు చేసి అందులో 30 వేల 437 మందికి కంటి అద్దాలు అందివ్వడం జరిగింది. కంటి వెలుగు కార్యక్రమము త్వరలో గిన్నిస్ రికార్డులకు ఎక్కనున్నది. పల్లె దవఖానాలు హెల్త్ వెల్ నెస్ సెంటర్లు మన నియోజకవర్గంలో 51 పల్లె దవఖానాల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందజేస్తున్నాము. ఆరోగ్య మహిళ

అంతర్జాతీయ మహిళ దినోత్సవం మార్చి 8 వ రోజున జిల్లాలో ఆరోగ్య మహిళా క్లినిక్ లు ప్రారంభమయ్యాయి. మహిళలకు ప్రతి మంగళవారం 8 రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నాము. కే.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్స్గర్భిణీ స్త్రీలలో పోషక ఆహార లోపం,రక్త హీనత లేకుండా కాపాడేందుకు కే.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తున్నాము.మన నియోజకవర్గంలో 96 మందికి ఈ రోజు అందిస్తున్నాము. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్స్ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో 19 జిల్లాలో డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, మహబూబాబాద్, ములుగులోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షల కేంద్రాలను డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రభుత్వ డయాగ్నస్టక్ కేంద్రాలలో 57 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారు.ఆశా వర్కర్లు ఆశా వర్కర్ల కు దేశంలో ఎక్కడలేని విధంగా నెలకు 9 వేల 750 రూపాయల వేతనము ఇస్తున్నాము. కంటి వెలుగు పథకం దేశంలోనే వినూత్నంగా అమలు చేస్తున్నాం. పాలకుర్తి నియోజకవర్గం లో 1 లక్షా 30 వేల మందికి కంటి అద్దాలు ఇప్పించాం బీజేపీ, కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ తరహా ఆరోగ్య పథకాలు అమలు కావడం లేదు. మనకు లాగా ఆయా రాష్ట్రాల్లో ఆశా వర్కర్ లకు వేతనాలు ఇవ్వటం లేదు అన్నారు, పలువురు వ్యాధిగ్రస్తులు, వివిధ ఆరోగ్య సమస్యలను జయించిన వాళ్ళు డాక్టర్ల సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.కిడ్నీ, కంట వెలుగు,ప్రసూతి వైద్యము చేయించుకొని నయమైన పేషంట్లు, వారి కుటుంబ సభ్యులు మాట్లాడారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరచిన పలువురు డాక్టర్లు, సిబ్బందికి మంత్రి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరేట్ ప్రఫుల్ దేశాయ్, డి ఆర్ డి ఓ రాంరెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ ప్రశాంత్ హాస్పిటల్,మెడికల్ ఆఫీసర్ రవి రాథోడ్, లింగమూర్తి, డాక్టర్ ఏ జ్యోతి, పూజ, డాక్టర్ అఫ్రోజ్, వైద్య సిబ్బంది,ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ వీరమనేని యకంత రావు, జడ్పిటిసి పూస్కురీ శ్రీనివాస రావు, జిల్లా కోఆప్షన్ మేంబర్ ఎండి మదర్, వివిధ గ్రామాల సర్పంచ్ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ,ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ లు పెన్నులు పంపిణీ

**మహబూబాబాద్ - విశాలభారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని పెద్ద తండా పెద్ద తండా, బంచరాయితండ, బంగారి గూడెం, చౌల్ల తండా, గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ తన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నుల ను పంపిణీ చేసి గొప్ప మనసును చాటుకున్నారు. పేద కుటుంబం అయినా విద్యార్థి సంఘాలలో చురుకుగా పాత్ర పోషిస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఎదిగి విద్యార్థుల కోసం అనునిత్యం రాజిలేని ఉద్యమాలు పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతూ పోరాటాలే కాకుండా సహాయపడటంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు భానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న చిత్తశుద్ధి విద్యా రంగంపై లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించారని దశాబ్ది వేడుకలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకుండా విద్యా రంగని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కేజీ టు పీజీ ఉచిత విద్యా అని నమ్మబలిక్కిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు దాకా విద్యారంగంపై చవితి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై ప్రభుత్వ విద్యా సంస్థను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజుల రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం సరికాదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్న కేసీఆర్ ప్రభుత్వం విద్యా రంగానికి ఏమాత్రం అభివృద్ధి చేయలేదని మండి పడ్డారు. విద్యారంగంపై కేసీఆర్ సమితి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారని అన్నారు. విద్యార్థుల పట్ల మొండివైఖరి ప్రభుత్వం వీడనాడాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫామ్ లు, నోట్ బుక్స్, విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థుల సంఖ్యకు సరిపడా టాయిలెట్స్ మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శివలింగాపురంలో హెల్త్ సబ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలి

**మణుగూరు - విశాలభారతి**మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గ్రామమైన శివలింగాపురం లో హెల్త్ సబ్ సెంటర్ లేకపోవడం వలన వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ,మహిళలు,బీపీ షుగర్ పేషెంట్లు పక్కనే ఉన్న శేషగిరి నగర్ వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని, శివలింగాపురం గ్రామంలో "హెల్త్ సబ్ సెంటర్" ని వెంటనే ఏర్పాటు చేయాలని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. శివ లింగాపురం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, అందరికీ వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని,గతంలో ఈ విషయంపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా పట్టించుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరి వెంట పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ వి నాయుడు భారతమ్మ, తదితరులు ఉన్నారు

## బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశ



**మోతె - విశాలభారతి :** బొడ్రాయి పండుగ ప్రతిష్టపన మహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. బుధవారం మోతె మండల పరిధిలోని నరసింహపురం గ్రామ పంచాయతీ శివారు రంగాపురం తండాలో కన్నుల పండుగగా బొడ్రాయి, అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.....బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశ అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు..ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని ఆయన అన్నారు.ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతనను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాల పున:ప్రతిష్ట ఎంతో వైభవంగా కొనసాగుతున్నదన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక అన్ని మతాల కు , కులాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వమే స్వయంగా అన్ని పండుగలను నిర్వహించడం దేశం లో మరెక్కడా లేదన్నారు.గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.ఎప్పుడూ ఆధ్యాత్మిక కాంతితో వెలుగొందే గ్రామాలు అభివృద్ధి చెందాలనీ . దేవతా మూర్తుల అశీస్సులు గ్రామం లోని ప్రతీ ఒక్కరి పై వుండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు,మండల నాయకులు మిక్కిలినేని సతీష్ బాబు,ఎంపీటీసీలు మద్ది మధుసూదన్ రెడ్డి, కట్కూరి ఉష సంజీవ రెడ్డి, శేఖర్,గుల్ల శ్రీను,కండక్టర్ వెంకన్న,వివిధ గ్రామాల నాయకులు తదితులున్నారు.

## శాంతిభద్రతల్లో తెలంగాణకు అగ్రస్థానం

**హైదరాబాద్ - విశాలభారతి :** తెలంగాణ మరో ఘనతను సాధించింది. అతి తక్కువ ప్రజా ఫిర్యాదులు కలిగిన రాష్ట్రాల జాబితాలో మొదటి స్థానంలో తెలంగాణ నిలిచింది. మే నెల కేంద్రీకృత పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (CPGRAMS) నెలవారీ నివేదికను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. 15,000 కంటే తక్కువ ఫిర్యాదుల జాబితాలో తొలి వరుసలో తెలంగాణ నిలిచింది. తెలంగాణలో 2,633 ఫిర్యాదులు మాత్రమే నమోదు అయ్యాయి. 72.49 స్కోర్‌తో తెలంగాణ ప్రభుత్వం అగ్రస్థానం సాధించింది. తరువాతి స్థానాల్లో 55.75 స్కోర్ తో ఛత్తీస్‌గఢ్, 49.69 స్కోర్ తో ఉత్తరాఖండ్ ఉన్నాయి. సరాసరి 8 రోజుల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదులను పరిష్కరిస్తున్నదని నివేదిక స్పష్టం చేసింది.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన 'లేగ రామ్మోహన్ రెడ్డి'



**దేవరుప్పల - విశాలభారతి :** దేవరుప్పుల మండలకేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో 'బిజెపి మండలాధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి' అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 'బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డిని బిజెపి పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు'గా నియమించినందుకు శాలువాతో సన్మానించి,మిఠాయిలు తినిపించిన బిజెపి నాయకులు.ఈ సందర్భంగా లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి నన్ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కి,పార్టీ నాయకులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపి ఈ నెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు బిజెపి కేంద్ర మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం నుంచి బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని..ఈ నెల 17న పాలకుర్తి నియోజకవర్గానికి వస్తున్న కేటిఆర్ ను,కేటిఆర్ సభను అడ్డుకుంటామని..గత నెల మార్చిలో కురిసిన భారీ వడగళ్ల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని..

స్వయంగా ముఖ్యమంత్రిగారే వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించి సుమారు 1520 ఎకరాల పంటనష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తామని చెప్పి ఇంతవరకు రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని..ఇలాంటి బూటకపు మాటలను చెప్పే బిఆర్ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బిద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చింత సృజన్,మండల కార్యదర్శి గుగులోతు తిరుపతి, కాసాని సత్తయ్య, బీజేవైఎం అధ్యక్షుడు కరుణాకర్, ఉదయ్,భాస్కర్, గణేష్, యాకన్న, భాస్కర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఎఫ్ ఎల్ ఎస్ సదస్సు

**హైదరాబాద్,విశాల భారతి:** నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో సీబీఎస్సీ నేతృతంలో ఫౌండేషన్ లీటరసీ అండ్ న్యూమరాసి ఎఫ్ ఎల్ ఎన్ పై రాష్ట్రస్థాయి సదస్సు బుధవారం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ సదస్సుకు 50 మంది ప్రధానోపాధ్యాయులతోపాటు 234 ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యత పైన దృష్టి సారిస్తున్నామని తెలిపారు. స్కూల్ సెవోవో మల్కా యశస్వి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్ని విషయాల పైన విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ జగదీశ్వర్ రావు మాట్లాడుతూ భారత దేశ లావాదేవులు డిజిటలైజేషన్ అయ్యాయని ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం నిల్వబోతుందని చెప్పారు. ప్రొఫెసర్ సునీత రాయ్, స్కూల్ ప్రిన్సిపాల్ సునీతా రావు, సీతా కిరణ్, స్కంద్ బాలి, శరత్చంద్ర తదితరులు హాజరై మాట్లాడారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం




**మణుగూరు - విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని స్నేహ గార్డెన్స్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వైద్యారోగ్య సందర్భంగా గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య అధికారులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, మంచి ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్నారని అన్నారు.గర్భిణీల సంక్షేమం గురించి ఆలోచించి సీఎం కేసీఆర్ కెసిఆర్ కిట్ స్కీమ్ ను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ న్యూట్రిషన్ ఆహార పదార్థాలను స్వీకరిస్తూ గర్భిణీ స్త్రీలు మంచి ఆరోగ్యాన్ని పొందాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు జరిగి శిశువు పుడితే 13 వేల రూపాయలు,మగ శిశువు జన్మిస్తే 12 వేలు రూపాయలు, కెసిఆర్ కిట్లు అందిస్తున్నామన్నారు.గర్భిణీగా పేరు నమోదైనప్పటి నుంచి ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంతో తరచూ వైద్య పరీక్షలతో పాటు అంగన్వాడీల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారంలో భాగంగా భోజనం గుడ్లు పాలు అందిస్తున్నామని అన్నారు. మొత్తం మీద మహిళల కోసం సీఎం కేసీఆర్ వివిధ పథకాలు అమలు చేయడం విశేషం తాజాగా అమలవుతున్న కేసిఆర్ న్యూట్రిషన్ పథకం గర్భిణీ స్త్రీలకు ఎంతో లబ్ధి చేకూరుతుంది అన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు పోరాటం కొనసాగిస్తాం.




**మోతె - విశాలభారతి :** అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అఖిలపక్ష పార్టీలను కలుపుకొని పోరాటాలు ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. బుధవారం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు ఆమె సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ మోతె మండలంలో రావి పహాడ్, అప్పన్నగూడెం , విభలాపురం, నాగయ్య గూడెం గ్రామాలలో నిర్మించిన 150 ఇండ్లను అర్హులకు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ నాలుగు గ్రామాలలో దళితులు, బడుగు ,బలహీన వర్గాలు, వికలాంగులు ,ఒంటరి మహిళలు ఉన్నారని వారికి కాకుండా వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు ,ఇండ్లు ఉన్నవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇచ్చా రో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పన్నగూడెం గ్రామంలో లబ్ధిదారుల లిస్టు ఫైనల్ కాకుండా చాలామంది అక్రమంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమించుకొని అందులో నివాసం ఉంటున్నారని అధికారులు వారిని వెంటనే ఆ నివాసాల నుండి తొలగించి అక్రమంగా చొరబాటుకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు సైతం లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలపై ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించేంతవరకు అఖిలపక్షాలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని కుదురుతం చేస్తామన్నారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటి సోమపంగా సూరయ్య కు సమర్పించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెట్టి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు ,కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద్ నాయక్ ,ధనియాకుల శ్రీకాంత్ వర్మ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మండల నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కోట సుధాకర్ రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి ,సిపిఎం మండల కార్యదర్శి మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సోమ గాని జానకి రాములు ,బండారు ప్రభాకర్ రెడ్డి ,బోళ్ల వెంకటరెడ్డి, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా ,సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య ,చర్లపల్లి మల్లయ్య, ములుకూరి మణెమ్మ, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ మండల అధ్యక్షులు బొర్రాజు ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట్ ,నాయకులు పెరుమాండ్ల ఎల్లయ్య ,చాపల మల్లిక ,విజయ, కంచం లక్ష్మి, కల్లేపల్లి సుగుణమ్మ, అక్కినపల్లి నాగలక్ష్మి ,గోపి ,రమణ ,మోత్కూరి రేణుక, పొడపంగి నగేష్ ,ఇట్ట మల్ల మాణిక్యమ్మ, ఉప్పమ్మ ఏపూరు అనూష తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రజల్ని కాపాడండి



**బూర్గంపాడు - విశాలభారతి :** గోదావరి పంపు నుండి బూర్గంపాడు మండల ప్రజల్ని కాపాడాలని డిమాండ్ చేశారు.సుందరయ్య నగర్ లో సిపిఎం పార్టీ శాఖ సమావేశంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొనిమాట్లాడుతూ హోం శాఖ మంత్రి అమిత్ షా జూన్ నెల 14 భద్రాచలం వస్తున్న హోం మంత్రి అమిత్ షా గోదావరి కరకట్ట నిర్మించాలని కోరారు. 9 సంవత్సరాల కాలంలో భద్రాద్రి రాముల వారి పై ఎటువంటి శ్రద్ధ లేని హోంశాఖ మంత్రి భద్రాచలం గుర్తుకొచ్చిందా అని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఎన్నికలు రాబోతున్నాయి అందువల్ల దేవుడు పై భక్తి పెరిగింది. బూర్గంపాడు మండలంలో నాగినేనిప్రోల్, రెడ్డి పాలెం,సారపాక , సుందరయ్య నగర్ మోతే, ఇరవైండి ఈ గ్రామాలు మొత్తం గోదావరి వరదలో మునిగిపోతున్నాయని అంతేకాదు రైతులు పొలాలు వ్యవసాయం చేసుకోవడానికి లేకుండా గోదావరి లోనే మునిగిపోతున్నాయి పశువులు కూడా మేతలేక ఇబ్బందులకు గురవుతున్నాయని వ్యవసాయ కార్మికులకి పని దొరికే పరిస్థితి లేదని అందుకోసం భద్రాచలం ప్రాంతంలో కరకట్ట ఏరకంగా నిర్మాణం చేశారో అదే రకంగా సారపాక ప్రాంతం బూర్గంపాడుమండలంలో కూడా చేయాలని వారన్నారు పాండురంగాపురం నుండి సారపాక మీదుగా భద్రాచలం కొవ్వూరు వెళ్లే మార్గం రైలును నిర్మించాలని ఈ ప్రాంతం ప్రజలకి అన్ని విధాలుగా రైలు ఉపయోగపడుతుందని అంతేకాదు ఐటిసి పిఎస్పీడీ ఫ్యాక్టరీ ఉండటం వల్ల రైలు అవసరమని ఇది కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని హోమ్ మంత్రి అమిత్ షా భద్రాచలం వచ్చినందుకు వీటిపైన ప్రణాళిక తయారుచేసి ఇది అమలు అయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన ,ఎస్కే అబిదా, కౌలూరి నాగమణి, విలాసాగర్, రజిని, మీనా, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.






## నాణ్యతలేని తార్ రోడ్డు తో
# వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు

- నాసిరకం తారు రోడ్డుతో ప్రజలు బేజర్!
- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి.** అధికారుల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో వేసిన నాణ్యతలేని రోడ్డుపై వాహనాలు నడిపి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో కిలోమీటర్ మేర గత రెండు నెలల క్రితం రోడ్డు మరమ్మతులను చేపట్టారు. పాత రోడ్డును అరకిలోమీటర్ పైన చెదిపేసి దానిపై కంకర, కంకర పొడిని వేసి అలానే దాదాపు నెలరోజులు వదిలేశారు. నెల రోజుల్లో దాదాపు వాహనదారులు ఎందరో ప్రమాదాల బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. కంకర, కంకర పొడి వేసి వదిలేసిన రోడ్డు పై రోడ్డురోలర్ ను తిప్పక అలానే వాహనదారులు తిరగడానికి రోడ్డును వదిలేశారు. బర్ధిపూర్ రోడ్డు గుండా మాధవ్ నగర్, నిజామాబాద్ తో పాటు డిచ్పల్లి 63వ నెంబర్, 44వ నెంబర్ జాతీయ కలుపుకొని పోవాలంటే బర్ధిపూర్ రోడ్డు ఇంతగానో ఉపయోగ పడుతుంది. కంకర,కంకర పొడి వేసిన నెల రోజులకు బీటీ రోడ్డు వేయడం ప్రారంభించారు. గ్రామానికి వెళ్లే రోడ్డు ఇప్పుడు కూడా అసంపూర్తిగానే ఉంది. బర్ధిపూర్ ధర్మారం ఇరు గ్రామాలను కలుపుకుపోయే రోడ్డు అంచనా విలువ 50 లక్షలని అని చరవాణిలో కాంట్రాక్టర్ విశాల భారతి ప్రతినిధికి చెప్పారు. నాణ్యత లోపంతో అసంపూర్తిగా వేసిన రోడ్డుకు వాహనాలు కిందికి జారి ప్రమాదాలు జరగకుండా ఇరువైపులా నాసిరకం మోరాన్ని పోసి చేతులు దులుపు కుంటు న్నారు. దీనికి అధికారులు ప్రజాప్రతినిధుల పర్యవేక్షణంగా కారణంగా రోడ్డు కాంట్రాక్టర్ కూడా అలసత్వం వహిస్తున్నట్టు తెలుస్తుంది. రోడ్డు వేశామా? మా పని అయిపోయిందా? అనే కాంట్రాక్టర్ పని చేయిస్తున్నాడు. కాంట్రాక్టర్ అలసత్వంతో ఒక సంవత్సరం కాలం పాటు రోడ్డు నాణ్యతగా ఉంటుందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. కాంట్రాక్టర్ చేసిన నిర్లక్ష్యంతో ఎంతోమంది ప్రమాదాల బారిన పడి ఆసుపత్రుల పాలవు తున్నారు. రోడ్డు పునరుద్ధరణ లో భాగంగా నాణ్యమైన కాంక్రీట్ పొడి పోసి రోడ్డు రోరల్, నీటిని పట్టుకుంటా రోరల్ ను మంచిగా తిప్పాలి. అవేమీ చేయకుండా కాంక్రీట్ పొడిని పోసి వదిలేసి నెలరోజుల తర్వాత తారు రోడ్డును నాకు మాత్రం పోశారు. అది కూడా ప్రస్తుతం అసంపూర్తిగానే ఉంది. బర్ధిపూర్ధర్మారం కిలోమీటర్ గల రోడ్డును పోయాలంటే ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఉన్నతాధికారు నిర్లక్ష్యం చివరికి ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేమితో కాంట్రాక్టర్కు మరింత బలం చేకూరింది. ఎందుకంటే నాణ్యతలేని మెటీరియల్ ను రోడ్డు పోయడంలో వాడుతున్నారని.

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి అదే అధికారుల పర్యవేక్షణ చాలా ముఖ్యం.



గ్రామంలో నూతనంగా రోడ్డు పనులు ప్రారంభించి దాదాపు రెండు నెలలు గడుస్తుంది. కిలోమీటర్ రోడ్డును పూర్తి చేయడానికి రెండు నెలలు పడుతుంది అంటే ఆశ్చర్యంగా ఉంది. పోసే రోడ్డు కూడా నాణ్యత, ప్రమాణాలు పాటిచ్చినట్టు కనబడడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేని కుట్టొచ్చినట్టుగా ఉంది. దీంతో కాంట్రాక్టర్ కు మరింత బలం చేకూరి నాసిరకం మెటీరియల్ వాడుతున్నట్టు తెలుస్తుంది.

మేక సురేందర్ రెడ్డి .. బర్ధిపూర్ గ్రామం

# కంటి పరీక్షల్లో తెలంగాణ ప్రపంచంలోనే ఫస్ట్

- వైద్య ఆరోగ్య దినోత్సవం'లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**ఆర్మూర్, విశాల భారతి** ఉమ్మడి రాష్ట్రంలో నాడు ప్రభుత్వ వైద్య రంగం అధోగతి పాలుకాగా తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత నేడు అత్యాధునిక హంగులతో పురోగమిస్తూ కార్పొరేట్ స్థాయిని మించిన వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆర్మూర్ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి 'వైద్య ఆరోగ్య దినోత్సవం'లో ఆయన పాల్గొని ప్రసంగించారు. నాడు సర్కారు వైద్యం విధ్వంసం. నేడు వైద్య విప్లవం.

నాడు సర్కారు వైద్యానికి ఖరీదుగట్టిన ధరలాసుపత్రులు. నేడు కార్పొరేట్ వైద్యంతో పోటీ పడుతున్న ధర్మాసుపత్రులు.నాడు తెలంగాణలో ప్రజారోగ్యం ఛిద్రం. నేడు భద్రం. నాడు ఆకుపసర్ల నాటు వైద్యం. నేడుఆధునిక గ్రేట్ వైద్యం. నాడు సర్కారు వైద్యానికీ ఖరీదైన రేటు.నేడు వంద శాతం రిబేట్.నాడు భూత వైద్యం.నేడు ఉచిత కార్పొరేట్ వైద్యం అని జీవన్ రెడ్డి నాటి,నేటి పరిస్థితులను వివరించారు'దగ్గుతోటి.. దమ్ముతోటి.. చలి జ్వరమొచ్చిన అత్తో.. అత్తో పోదాం రావే.. సర్కారు దవాఖానకు అంటే.. నేను రాను బిడ్డో యములున్న దవాఖానకు' అంటూ సాగినఆ పాట అప్పటి పరిస్థితికి అద్దం పట్టిందన్నారు.తెలంగాణలో వైద్య విప్లవానికి కర్మ,కర్త, క్రియ కేసీఆర్ అని ఆయన స్పష్టం చేశారు.సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లుగా వైద్యారోగ్య శాఖపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంతో బలోపేతం చేశారన్నారు ఉమ్మడి రాష్ట్రంలో కునారిల్లిన వైద్యారోగ్య రంగం తొమ్మిదేండ్లలోనే దేశానికే ఆదర్శంగా ఎదిగిందని జీవన్ రెడ్డి అన్నారుతల్లీ పిల్లల సంరక్షణ కోసం 14 రకాల వస్తువులతో ఇస్తున్న కేసీఆర్ కిట్ సూపర్ హిట్ అని జీవన్ రెడ్డి పేర్కొంటూ నాడు 30శాతంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు గత ఏప్రిల్ నాటికి 70శాతానికి చేరుకున్నాయన్నారు. బస్తీ దవాఖానల స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో మూడు వేలకు పైగా పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తుండం కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు.ఇప్పుడు తెలంగాణలో ఉచితంగా పేదలకు అవయవ మార్పిడి జరుగుతోంది.దేశంలో అత్యధిక కిడ్నీ మార్పిడులు హైదరాబాద్లో జరుగుతున్నాయి.

కోటి 60లక్షలకు పైగా మందికి పరీక్షలు పూర్తి చేసి, 38 లక్షల మందికి కంటి అద్దాలు అందించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన అద్భుతమైన విజయం. కంటి పరీక్షలలో తెలంగాణ ప్రపంచంలోనే నెంబర్ వన్. స్వరాష్ట్రంలో మొట్ట మొదటి వందపడకల ఆసుపత్రి ఆర్మూర్ కే ఇచ్చి రూ.27 కోట్లు మంజూరు చేసిన కేసీఆర్ . ఈ దవాఖానలో ఇప్పటికే 25 వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగి ఒక్కొక్కరికి రూ. 50వేల నుంచి రూ.లక్ష వరకూ ఖర్చు తప్పింది.కిడ్నీ పేషంట్ల కోసం ఆర్మూర్ లోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశాం.ఆర్మూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 26వేల మందికి పైగా అనారోగ్య బాధితులకు సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతనందించాం.మరో 3 వేల మందికి ఎల్ వో సీలు ఇప్పించి మెరుగైన వైద్య సాయమందించాం.సీఎం దయతో ఆర్మూర్ సంపూర్ణ ఆరోగ్య నియోజకవర్గంగా మారుతున్నది.రోగులు, వారి వెంట వచ్చే వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశాం అని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వివరించారు.కాగా 'వైద్య ఆరోగ్య దినోత్సవం' కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ స్త్రీలకు జీవన్ రెడ్డి న్యూట్రిషన్ కిట్స్, బాలింతలకు కేసీఆర్ కిట్లను అందజేశారు.గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆయన పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు, వైద్య సిబ్బందిని జీవన్ రెడ్డి సత్కరించారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారికి విందు భోజనాలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, మున్సిపల్ చైర్మన్ పండిత్ వినితాపవన్, వైస్ చైర్మన్ మున్ను భాయ్, కౌన్సిలర్లు, ఎంపిపిలు పస్క నర్సయ్య, మాస్త ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆడబిడ్డ పెళ్ళికి పట్టు చీర, ఆర్థిక సహకారం అందించిన రఘు

**హుజూర్ నగర్ - విశాలభారతి :** నియోజకవర్గ పరిధిలోని నిమ్మతండకు చెందిన ధరవత్ హర్య కుమార్తె వివాహానికి హుజూర్ నగర్ నియోజకవర్గం కాబోయే ఎమ్మెల్యే పిల్లుట్ల రఘు పాల్గొని పట్టు చీర, 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మేడారం గ్రామానికి చెందిన పల్లా సర్వయ్య కూతురు పతానం కార్యక్రమంలో పాల్గొని పట్టు చీర బహూకరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని నియోజకవర్గంలోని ఆడపడుచులకు తన వంతు సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబనికి చెందిన ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వంతో సంబంధం లేకుండా 25,000 రూపాయలు తన స్వంతగా అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నియోజకవర్గం ఇంఛార్జి కుక్కల వెంకన్న, రమేష్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**శేరిలింగంపల్లి-విశాలభారతి :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ కాలనీ కమ్యూనిటీలో బ్లడ్ డొనేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కువ సార్లు రక్తదానం (25 సార్లు పైబడి) చేసిన వారికి ఆత్మీయ సత్కారాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మరియు డా.కె.రియాజ్,ఛీఫ్ మెడికల్ ఆఫీసర్, ఉర్దూ యూనివర్సిటీ, మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రతి సంవత్సరం జూన్ 14న రక్తదాతల దినముగా ప్రకటించి అమలు చేస్తున్నారని, దాని ముఖ్య ఉద్దేశం రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్య పరచటం, రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించడంతో పాటు రక్తదానం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించటం అలాగే రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేయటమేనని అన్నారు.కార్ల్ లాండ్ స్టీనర్ (జీవ,రోగ నిరోధక శాస్త్రవేత్త) రక్తాన్ని గ్రూపులుగా విభజించటంతో పాటు పోలియో వైరస్ ను కనుగొన్నారు.వారి కృషికి 1930లో నోబెల్ ప్రైజ్ వచ్చిందని అన్నారు. ఆయన గౌరవార్ధం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు ఆయన జన్మదినమైన జూన్ 14ను 2004 నుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం రక్తం ఇవ్వండి ప్లాస్మా ఇవ్వండి తరచుగా ఇచ్చి జీవితాన్ని పంచుకోండని దేశ వ్యాప్తంగా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరం అవుతుండగా కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే లభ్యమవుతుందన్నారు.అర్హులైన ప్రతి వెయ్యి మందిలో కేవలం నలుగురు మాత్రమే రక్తదానం చేస్తున్నారని ఒక అంచనా. అందువలన ఎక్కువమంది రక్తం దొరకక చనిపోతున్నారు. దీనికి కారణం రక్తదానం పట్ల అవగాహనా లోపమే. సంపూర్ణ ఆరోగ్య యవంతులైన మానవులు పద్దెనిమిది సంవత్సరాల నుండి అరవై సంవత్సరాల వయసు వరకు,వారి కనీస బరువు 50 కిలోలు ఉన్నవారు రక్తదానానికి అర్హులు. పురుషులు సంవత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు, మహిళలు సంవత్సరానికి రెండు సార్లు రక్తదానం చేయవచ్చని డబ్ల్యూహెచ్వో నివేదికలు తెలియజేస్తున్నాయి. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. రక్తం శరీరానికి ఇంధనం లాంటిది.రక్తం పౌష్టికాహార లోపం ఉన్నవారికి, వ్యాధి నిరోధక శక్తి తగ్గిన వారికి, రోడ్డు ప్రమాదాలలో గాయపడి రక్తస్రావము అయిన వారికి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు, మహిళలకు ప్రసవ సమయములలో,అలాగే యుద్ధ సమయంలో క్షతగాత్రులైన సైనికులకు రక్తం అవసర పడుతుందని అన్నారు. తరచుగా రక్తదానం చేసేవారికి అధిక బరువు నుండి విముక్తి, రోగ నిరోధక శక్తి పెరగడం, కొలెస్ట్రాల్ మరియు ఐరన్ శాతం తగ్గి గుండె జబ్బులు మరియు కాన్సర్ బారిన పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది.శారీరక దారుఢ్యం ఏర్పడటం,ఆత్మ సంతృప్తి కలగడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. రక్తదానానికి ముందు పోషక విలువలున్న ఆహారం తీసుకోవడంతో పాటు నీరు ఎక్కువగా త్రాగాలని అన్నారు. రక్తదానం చేసిన తరువాత నిర్వాహకులు అందజేసే స్నాక్స్ మరియు జ్యూస్ తప్పనిసరిగా స్వీకరించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి.అది మన అందరి సామాజిక బాధ్యత అని అన్నారు.అందరిచేత అవసరమైన వారికి అవసరమైన వేళలో స్వచ్ఛంద రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మల్లారెడ్డి,జీవి రావు, జనార్ధన్,అమ్మయ్యచౌదరి, మహేష్ రెడ్డి,మహేష్ యాదవ్, వాణి సాంబశివరావు,బాలన్న, శ్రీచందన, బోయిన అనూష యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## 'వ్యవసాయ పొలంలో వ్యర్థ రసాయనాలు డంప్'

**విశాల భారతి, తుర్కయంజాల్:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ సర్వే నెంబర్ 29లోని వ్యవసాయ పొలంలో వ్యర్థ రసాయనాలను డంప్ చేయడం కలకలం సృష్టించింది. ఇంజాపూర్ బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన కొంత భూమిని రైతు లక్ష్మయ్య కౌలు తీసుకొని, జొన్న చేను సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు సెప్టిక్ ట్యాంకర్ల ద్వారా వ్యర్థ రసాయనాలు తీసుకొచ్చి పారబోస్తుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. రసాయన వ్యర్థాలు పోయడం ద్వారా తమ పంట పూర్తిగా నాశనం అయిందని, నిందితులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం పోలీసులకు రైతు ఫిర్యాదు చేశారు.

## 'ఆలయ నిర్మాణానికి విరాళం'

**విశాల భారతి - తుర్కయంజాల్ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ బీరప్ప మహంకాళి, పోచమ్మ అమ్మవార్ల ఆలయానికి డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య రూ.2,11,116/ (రెండు లక్షల పదకొండు వేల నూట పదహారు రూపాయలు) విరాళం అందజేశారు. బుధవారం తుర్కయంజాల్లోని ఆయన నివాసంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకం అంజయ్య, సభ్యులు మేకం లింగం, షాగ రమేష్ కు విరాళం డబ్బులను సత్తయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందజేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతిఒక్కరూ ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.




## దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్

**సూర్యాపేట - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాల అవుతున్న సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి జరిగిందనే పేరుతో దశాబ్ది ఉత్సవాలను కోట్లాది రూపాయల ఖర్చుతో జరపడం ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ అన్నారు. ఏప్రిల్ 17,18,19 తేదీలలో తిరుపతి లో జరిగిన ఐఎఫ్ టి యు జాతీయ మహాసభలలో సూర్యాపేట జిల్లా మోతే మండలం బోడబండ్లగూడెం గ్రామానికి చెందిన టి శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపికై సూర్యాపేట కు మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా ఐ ఎఫ్ టి యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టి. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి సాధించిందని దశాబ్ద ఉత్సవాలను జరుపుతున్నారని ప్రశ్నించారు నీళ్లు నిధులు నియామకాలులను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ ప్రజా సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు రాష్ట్రంలో కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకు కనీస వేతనాలను ఎందుకు అమలు చేయడం లేదని, ఆ 70 రకాల జీ వో లను ఎందుకు సవరించడం లేదని,4 జీవోలను సవరించిన గెజిట్ పబ్లికేషన్ చేయలేదని అన్నారు.కనీసం ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న 3లక్షల పైగా కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు పి ఎఫ్,ఈ ఎస్ ఐ ను అమలు చేయడం లేదు కానీ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలకు పోవడం ను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.అసంఘటిత రంగ హమాలీ,ఆటో,మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,భద్రత తో కూడిన సమగ్రమైన చట్టం ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కార్పొరేట్ లకు అనుకూలమైనవని అన్నారు.తప్పుడు విధానాలతో ఈ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు.మళ్ళీ అధికారంలో కి రావడానికి ప్రజల మధ్య కుల,మతాల చిచ్చు రాజేసిందని విమర్శించారు. బీజేపీ పట్ల అన్ని వర్గాల ప్రజలు జాగురుతతో ఉండాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కుణుకుంట్లా సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి,హమాలి ఫెడరేషన్ జిల్లా నాయకులు ఒగ్గు వెంకన్న,బండి రవి,పురుషోత్తం,రఫీ, ఉప్పలయ్యా,హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు కాలిపోయిన బాధితులను ఆదుకోవాలి, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కెటాయించాలి

**మునగాల - విశాలభారతి :** మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో దొంతగాని శ్రీను ఇల్లు గ్యాస్ లీక్ అవ్వడంతో పూర్తిగా కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీను సంఘటన స్థలంకు చేరుకొని దొంతగని శ్రీను కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇంట్లోకి కావలసిన సరుకులు, బియ్యం కొంత డబ్బు ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసానిచారు. ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో వీరికి డబుల్ బెడ్ రూమ్ కెటాయించబడినది అని చెప్పి ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు మోసపూరితం వెరొకరికి కెటాయించారని అన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే చేసే మోసం తెలుసుకుని తగిన బద్ధి చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి చోట ఇదే తంతు జరుగుతుందని, నిజమైన అర్హులకు కాకుండా అధికార పార్టీ అనుచరులు వారికి ఇష్టమొచ్చినవారికి డబ్బులు తీసుకుని ఎంపిక జాబితాలో పేర్లు మార్చుతున్నారని దానికి అధికారులు సహకరిస్తున్నారని అన్నారు. నిజంగా అర్హులకు ఇచ్చారా అనర్హులకు ఇచ్చారా అనేది గ్రామగ్రామాన పర్యటించి ప్రజా కోర్ట్ పెట్టి నిలదీస్తాం అని అన్నారు.





## బండి సంజయ్ ను కలిసిన రవి కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా తనకు అవకాశం కల్పించిన సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ని బుధవారం బిజెపి రాష్ట్ర నాయకులు మారబోయిన రవి కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పట్టిష్టత కోసం తన శక్తివంతం లేకుండా కృషి, పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలను కలుపుకొని బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



## పోలీస్ కానిస్టేబుల్,ఎస్సై అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**భద్రాద్రికొత్తగూడెం - విశాలభారతి :** జిల్లా నుండి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ఎంపికైన 4000 మంది అభ్యర్థులకు 14 నుండి నుండి 22వ తారీకు వరకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ జరుగుతుంది. బుధవారం జిల్లా కేంద్రంలోని సిఇఆర్ క్లబ్ లో ప్రక్రియ మొదలైంది.అభ్యర్థులకు కేటాయించిన తేదీల ప్రకారం ఈ ప్రక్రియకు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాల్సి ఉంటుంది.పోలీసు ఉద్యోగాల కొరకు అప్లై చేసుకునే సమయంలో అభ్యర్థులు అప్లికేషన్లో ఏవైనా పొరపాటులు చేసి ఉంటే,వాటిని సరిదిద్దుకోవడానికి కూడా తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వెసులుబాటు కల్పించింది.ఈ ప్రక్రియను జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపీఎస్ పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## పత్తి విత్తనాల దుకాణాలు తనిఖీ

**నూతనకల్ - విశాలభారతి :** మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి మురళి బాబు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని వ్యాపారస్తులకు సూచించారు .ఎమ్మార్పీ రేటు ప్రకారమే విత్తనాలను రైతులకు విక్రయించాలని నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించిన యెడల తగిన చర్యలు తీసుకోబడతాయని పత్తి విత్తనాల దుకాణ వ్యాపారస్తులను హెచ్చరించారు. రైతులు పత్తి విత్తనాలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతు సోదరులు మోసపోకూడదని రైతులకు సూచించారు.

### నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు

# నేడు నేను వస్తా బిడ్డ సర్కారు దవాఖానకి

- బస్తీ దవాఖానలు, పల్లె దవాఖానలు ఏర్పాటు.
- అన్ని రంగాల్లో మహిళలకు తెలంగాణ సర్కారు పెద్దపీట.
- రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్.



**నిజామాబాద్ బ్యూరో-విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిజామా బాద్ రూరల్ నియోజకవర్గంలో తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం, వైద్య ఆరోగ్యశాఖ దశాబ్ది ఉత్సవాల ప్రగతి నివేదిక బుధవారం డిచ్పల్లి మండలం ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వైద్య ఆరోగ్యశాఖ దశాబ్ది ఉత్సవాల ప్రగతి నివేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ..వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తెలంగాణ రాక మునుపు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకి.. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నేడు నేను వస్తా బిడ్డ సర్కారు. దవాఖానకి అనే విధంగా ప్రజలు ఉన్నారని దీనికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటివరకు నిజామాబాద్ రూరల్ నియోజ కవర్గం లో 22 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాల సేవల కోసం వారి ప్రాణాలు పణంగా పెట్టి ఇంటింటి తిరుగుతూ ఆరోగ్య సేవలు అందించారని కొనియాడారు. వైద్య సిబ్బంది సేవలు ఎప్పటికీ మరువలేనివి, నాకు (స్వయంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి కి) కరోనా వచ్చిన సందర్భంగా, నేను భయపడలేదు ధైర్యంగా నేనే డ్రైవింగ్ చేసుకుంటూ హైదరాబాద్ కి హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగింది గతంలోని గుర్తు చేసుకున్నారు. చాలామంది భయపడి ప్రాణాలు కోల్పోయారని కానీ మహిళా సోదరీ సోదరీమ ణులకు మాతృమూర్తు లు ఆ కరొన సమయంలో అందించిన సేవలు ఎంత చెప్పినా తక్కువే, మహిళా సోదరీ సోదరుమణులకు వైద్య ఆరోగ్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల భాగస్వామ్యంతో రాష్టాభివృద్ధి సాధ్యమైందని, అభివృద్ధి, సంక్షేమంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నది తెలంగాణ సర్కారేనని వివరిం చారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా మహిళలకు గౌరవం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అని అన్నారు. కేసీఆర్ కిట్ల నుంచి న్యూట్రిషన్ కిట్ల దాకా.. దయాల సిస్ సెంటర్ల నుంచి డయాగ్నొస్టిక్ కేంద్రాల దాకా.. ప్రతి ఆలోచన ప్రతిష్టాత్మకమని, ప్రతి నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే కొనియాడారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ ప్రస్థానం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయమని పేర్కొన్నారు.

సీం కేసీఆర్ మహిళా సంక్షేమానికి ఆరోగ్య లక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారఖ్ తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్ల వేతనాలను రూ.4,300 నుంచి రూ.13,650 వరకు, హెల్పర్ల వేతనాలు రూ.2,200 నుంచి రూ.7,850 వరకు, మినీ అంగన్‌వాడీ టీచర్ల వేతనాలు రూ.2,200 నుంచి రూ.7,800 వరకు, ఆశ వర్కర్ల వేతనాలు రూ.1,500 నుంచి రూ.9,750 వరకు పెంచినట్లు తెలిపారు. ఇంటింటికీ మిషన్ భగీరథ నీటితో మహిళలకు నీటి తిప్పలు తప్పాయన్నారు.డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను సాకారం చేసే మహా యజ్ఞం అని స్పష్టం చేశారు. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు" అనే దశాబ్దాల దుస్థితి నుంచి... "చలో పోదాం పదరో సర్కారు దవాఖానకు" అనే ధీమానిచ్చిన ధీరోదాత్తమైన నాయకత్వం తెలంగాణ సొంతం అని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు, పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఆర్టీవో రవి, నియోజకవర్గ వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, వివిధ మండలాలకు చెందిన జడ్పిటిసిలు ఎంపీపీలు, వైస్ ఎంపీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా సోదరీ సోదరీమణులు, ఎమ్మార్వో గారు ఆర్ ఐ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవాలు



**చిట్యాల - విశాలభారతి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. చిట్యాల పట్టణంలోని లక్ష్మీ గార్డెన్లో నల్లగొండ జిల్లా డిఐఓ డా. మహమ్మద్ అబ్దుల్ జమీర్ అధ్యక్షతన నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ వైద్య సేవలు అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 9సం.లు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి వెళ్తున్న సందర్భంగా ఈ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలలో గాని ఏరియా ఆసుపత్రులు హెల్త్ సెంటర్ల లో మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ప్రభుత్వ ఆసుపత్రులకు పోవాలంటే ప్రజలు భయపడే వారనీ గతంలో చూస్తే గ్రామాలలో మలేరియా డెంగ్యూ వివిధ రకాల వ్యాధులతో ఎంతోమంది చనిపోయే వారని కానీ తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణాల రేటును మొత్తం తగ్గించారని ఆ విధంగా వైద్య రంగాన్ని పటిష్టం చేశారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత లోని లోపాలను గత ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోలేదని కానీ ఈరోజు పరిశుభ్రత వైద్య సేవలు అందించడంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నారని ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుకి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కరోనా సమయంలో వైద్యులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు చేసిన కృషి చాలా గొప్పదని అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ లను బస్తీ దవాఖానాలని విస్తృతం చేసి అభివృద్ధి చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ఉన్నదని అన్నారు. నియోజకవర్గానికి 26 హెల్త్ సెంటర్లను మంజూరు చేయించుకున్నామని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న ఉత్తమ వైద్యులు, ఉత్తమ ఎఎన్ ఎం లు, ఉత్తమ ఆశా వర్కర్ల కి ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, జెడ్పిటీసీ సుంకరి దనమ్మ యాదగిరి గౌడ్, రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, నార్కట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపిడిఓ లాజర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కేతేపల్లి జెడ్పీటీసీ స్వర్ణలత, మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో రాగ్యా నాయక్, నకిరేకల్ ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డా.శిరీష, రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డా.వీరన్న, యాదాద్రి భువనగిరి జిల్లా డిఐఓ డా. పరిపూర్ణాచారి ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, వైద్యాధికారులు డా. గట్టు కిరణ్ కుమార్, డా. అశ్విన్ కుమార్, డా. సత్య ప్రకాష్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, వైద్యాధికారులు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ పాలకవర్గాన్ని రద్దుచేసి సీఈఓను తొలగించాలి

**హుజూర్ నగర్ - విశాలభారతి :** రాయినిగూడెం పిఏసిఎస్ సొసైటీలో 8 లక్షల రూపాయలు చోరీ జరిగి 15 రోజులు అవుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవటం దేనికి నిదర్శనం అని అఖిలపక్ష నాయకులు అన్నారు. రాయిని గూడెం సొసైటీలో జరిగిన చోరీకి నిరసనగా అఖిలపక్ష నాయకులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ రైతులు వారి సొమ్మును సొసైటీలో భద్రంగా ఉంటాయని దాచుకుంటే సొసైటీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఎనిమిది లక్షల రూపాయలు చోరీకి గురయ్యాయని వారన్నారు. చోరీకి గురై 15 రోజులు అవుతున్న సంబంధిత సొసైటీ జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. వెంటనే సొసైటీ సీఈఓ సస్పెండ్ చేసి పాలకవర్గమును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలు అఖిలపక్ష నాయకులు అంజన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు, చాందిమియా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామల నవీన్, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ గీత సోమయ్య, ఎంపీటీసీ బల్లురి సందీప్, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు వల్లభాస్ రాజు, అరుణోదయ శ్రీను, ఓ బి సి రాష్ట్ర నాయకులు కామల్ల శ్రీను, పివైఎల్ డివిజన్ కార్యదర్శి సుందరయ్య, కోడి సైదులు, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు విద్యను అందించండి



**మణుగూరు - విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వ్యవస్థలో, ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అనేక పెను మార్పులు తీసుకొచ్చిన తరుణంలో విద్యా వ్యవస్థలో కూడా అటువంటి సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. కానీ ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడం వలన అనాధ, పేద, బడుగు,బలహీన వర్గాలకు విద్యా దూరం అవ్వుతుందని సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ప్రస్తుతపోటీ ప్రపంచంలో ప్రైవేటు కళాశాలల్లో తమ విద్యార్థులను ఉన్నత భవిష్యత్తు కోసం విద్యతో కూడిన పునాదులను వేయటానికి తల్లిదండ్రులు తమ కష్టాన్ని సంపాదనలో అత్యధిక భాగం విద్య కోసం ఖర్చు పెడుతున్నారు.

ఇటువంటి విద్యను కుటుంబాన్ని కోల్పోయి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలతో పాటు అనాధ పిల్లలకు కూడా అందించాలనే ఉద్దేశంతో మణుగూరు మండలం లోని బాలాజీ నగర్ గ్రామ నివాసి అయిన సామాజిక కార్యకర్త, లాయర్, కర్నె రవి తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకు ఎయిడ్స్, కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు, తండ్రి చనిపోయిన నిరుపేద పిల్లలకు ఉచితంగా విద్యను అందించానని తెలిపారు. ఈ సంవత్సరం కూడా కొనసాగించి 73 మంది విద్యార్థుల జీవితాలను అధికారులు దృష్టిలో ఉంచుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడే నవతరాన్ని కాపాడుకోవాలని దీనికి అనుగుణంగా యొక్క దరఖాస్తు చేసుకునేలా పేపర్ ప్రకటన విడుదల చేయాలని అర్హులైన నిరుపేదలకు ఉచితం విద్యా అందించే విధంగా కృషి చేయాలని విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందించారు.

## విద్యుత్ ఘాతంతో ఇద్దరు మృతి



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి.** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. మంగళవారం రాత్రి రేకులపల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మణ్ తన పొలంలో బోరు మోటర్ మరమ్మతుల కోసం గ్రామపంచాయతీ కార్మికుడు ధరావత్ రమేష్‌తో కలిసి లైన్మెన్ నజీర్ ద్వారా ఎల్సి తీసుకొని మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు చేస్తుండగానే అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా జరగడంతో రైతు లక్ష్మణ్‌తో పాటు గ్రామపంచాయతీ కార్మికుడు రమేష్ అక్కడికక్కడే మృతి చెందారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని మృతుల కుటుంబీకులు బంధువులు ఆందోళనకు దిగారు. విద్యుత్ అధికారులు వచ్చేవరకు కదిలేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. ధర్పల్లి సీఐ సైదా ఎస్సై వంశీకృష్ణ రెడ్డి ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పిన పట్టించుకోలేదు. రెండు కుటుంబాలకు న్యాయం చేసే వరకు కదిలేది లేదని ఆందోళన చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్న ముఠా అరెస్ట్



**నల్లగొండ విశాలభారతి** నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా యస్.పి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వ్యవసాయశాఖ అధికారుల తో కలిసి దాడులు నిర్వహించి అక్రమార్కులను పట్టుకుంటున్నారు. మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది వ్యవసాయశాఖ అధికారులు భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను స్వాదినం చేసుకొని వాటిని సరఫరా చేసే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి 1 కోటి 80 లక్షల విలువ చేసే (10 వేల కిలోలు) 200 బస్తాల విడి విత్తనాలు ఒక్కొకటి (50 కిలోలు) స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యస్.పి అపూర్వ రావు కేసు కి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయని పక్కా సమాచారంతో నార్కట్ పల్లి పోలీసు స్టేషన్ యస్.ఐ. డి.సైదా బాబు, యస్.ఐ విజయ్ కుమార్, చిట్యాల యస్.ఐ. ఇరుగు రవి మరియు సిబ్బంది మరియు టాస్క్ ఫోర్స్, సిబ్బంది,నార్కట్ పల్లి ఫ్లై ఓవర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న ఎర్టిగా కార్ నం. 39 AP BP 6345 గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో రెండు బస్తాలలో విడి విత్తనాలు కలిగిన బస్తాలను పట్టుబడి చేసి వ్యవసాయ అదికారులను పిలిపించి చెక్ చేయగా అవి నకిలీ పత్తి విత్తనాలు అని తెలపగా వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగ వీరు చెప్పిన వివరాల ప్రకారం వీరు కర్ణాటక స్టేట్ లో కొంత మంది రైతుల దగ్గర నుండి పత్తి విత్తనాలు తక్కువ దరకు కొనుగోలు చేసి గుంటూరు జిల్లా దాచపల్లి దగ్గర స్టోరేజ్ చేసి అక్కడ నుండి మహారాష్ట్ర లోని నాగపూర్ కి చెందిన రైతులకు ఏక్కువ దరకు అమ్ముటకు తరలిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకొని రిమాండుకి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఒకరు పరారీలో ఉన్నారని త్వరలోనే పట్టుకుంటామని నిందితుల పై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని అన్నారు. ఈ తరహా రైతులను మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, నకిలీ విత్తనాలు అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరియు పి. డీ.ఆక్ట్ పెడతామని హెచ్చరించారు. నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని అన్నారు. ఈ నకిలీ పత్తి విత్తనాలను నేరస్థులు బిజీ 3 అని చెప్పగా ఇట్టి వాటిని పరీక్షల నిమిత్తం వ్యవసాయ అధికారుల ద్వారా డి ఎన్ ఎ సీడ్ టెస్టింగ్ లాబ్ మలక్ పెట్ కి పంపించి నిర్ధారణ చేయడం జరుగుతుంది. అలాగే ఈ హెర్బి సైడ్ టలారెన్స్ పత్తి విత్తనాలను జిఈఎసి నిషేదించబడినవని అన్నారు. వీటిని వేసుకోవడం వల్ల వాతావరణ కాలుష్యం మానవాళికి ఇబ్బందికరమని నిర్ధారించడం వల్ల ఈ యొక్క విత్తనాలను వాడి మోసపోవద్దని రైతులకి విజ్ఞప్తి చేశారు.

### నిందితుల వివరాలు:

1. గోరంట్ల నాగార్జున తండ్రి ప్రేమ్ చంద్, వయస్సు 43 సం.లు, కులం కమ్మ, వృత్తి బిజినెస్ పాగ్ అగ్రి నివాసం అల్వాల్ హిల్స్, సికింద్రాబాద్.
2. గడ్డం రవీంద్రబాబు తండ్రి శ్రీనివాస్, వయస్సు 29 సం.లు, కులం కమ్మ, వృత్తి అగ్రి నివాసం మండలం పెద్దకూరపాడు పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
3. మెరిగే వేణు తండ్రి హుస్సేన్, వయస్సు 40 సం.లు, కులం ఎస్సీ మాదిగ, వృత్తి కూలీ, నివాసం గోసపాడు, నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

నకిలీ పత్తి విత్తనాల ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నల్లగొండ డి.యస్.పి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల సి.ఐ శివరాం రెడ్డి, నార్కెట్ పల్లి యస్.ఐ సైదా బాబు,చిట్యాల యస్.ఐ ఇరుగు రవి, యస్.ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ శివ శంకర్, గిరిబాబు,మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని యస్.పి అబినందిచారు.



## ఏనుగుల మోహన్ అన్న ఆశయాల సాధనకై పోరాడుదాం

**సూర్యాపేట - విశాలభారతి :** అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏనుగుల మోహన్ 8వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం, దోపిడి వ్యవస్థ రద్దు కావాలని, శ్రామిక రాజ్యం కోసం తన జీవితకాలం పోరాడి అమరత్వం పొందిన కామ్రేడ్ ఏనుగుల మోహన్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆలేరు ప్రాంతంలో న్యూడెమోక్రసీ పార్టీ విస్తరణకు కృషి చేశారని అన్నారు.పార్టీలో వస్తున్న తప్పుడు దోరణి లకు ,చిలికలకు వ్యతిరేకంగా పార్టీని ఐక్యంగా ఉంచడం లో తన చివరి శ్వాస వదిలే వరకు కమ్యూనిస్టు రాజకీయాల కోసం పీడిత ప్రజల పక్షాన ముఖ్యంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడిన మహా నాయకుడని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,AIKMS జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్లా సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి,పార్టీ టౌన్ నాయకులు బండి రవి, ఒగ్గు వెంకన్న,పురుషోత్తం,రఫీ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మునగాల - విశాలభారతి :** మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన దొంతగాని శ్రీను ఇల్లు గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లో సామగ్రి పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. విషయం తెలుసుకొన్న డీఎస్పీ అమరగాని కృష్ణయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి తక్షణమే 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, బాధిత కుటుంబానికి ప్రభుత్వము తరుపున ఖాళీ ఇళ్ళ జాగా స్కీమ్ క్రింద బాధిత కుటంబానికి 3 లక్షల రూపాయలు అందజేయాలని అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. బాధిత కుటుంబానికి సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వం తరుపునా బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల శ్రీను, పోలంపల్లి వెంకటేశ్వర్లు, పోలంపల్లి సుధాకర్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బురా రాకేష్, అలవాల నరేష్, గుటీ ఆదినారాయణ, పోలంపల్లి ధన మూర్తి, పోలంపల్లి వెంకట్, సురగాని నాగేశ్వరావు, రాజుల శ్రీను కేసాగని రమేష్, దొంతగని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సుంకెనపల్లిలో ముత్యాలమ్మ ఎల్లమ్మ గుడి స్థలం కబ్జా..?

**చిట్యాల విశాలభారతి** చిట్యాల మండలం సుంకెనపెల్లి గ్రామంలో సర్వేనెంబర్ 150 లో ముత్యాలమ్మ ఎల్లమ్మ గుడికి చెందిన భూమిలో యాకారి చినమచ్చగిరి అనే వ్యక్తి కొంత భూమి కబ్జా చేసి గోడ నిర్మించాడని సుంకేనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యాకారి లింగస్వామి ఆరోపించారు. ఒక నాయకుని అండతో రాత్రి సమయంలో నిర్మాణం చేశారని సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకొని సదరు భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై తహాసిల్దార్ శ్రీనివాసుని వివరణ కోరగా యకారి లింగస్వామి దరఖాస్తు ఇచ్చారని సంబంధిత అధికారులను గ్రామంలోకి పంపి నిజ నిర్ధారణ చేస్తానని తెలిపారు.



## రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం

**కోదాడ - విశాలభారతి :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని పట్టణ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రమీల, శ్రీపతి రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు. గతంలో సరైన సమయంలో రక్తం అందాక రోగులు ప్రాణాలు కోల్పోయే వారిని తిరుమల హాస్పిటల్ లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడంతో ఆ ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. అనంతరం ఆపదలో ఉన్నవారికి అత్యధిక సార్లు రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాతలను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, ఏ వన్ ట్రస్ట్ అధ్యక్షులు నజీర్, ఓరుగంటి కిట్టు, చారుగండ్ల రాజశేఖర్, కాళ్ళ శ్రీనివాసరావు, మహంకాళి, అమర్నాథ్, నరేష్, బండారు శ్రీను, ప్రసాద్, నరేందర్, పైడిమర్రి రామారావు పాల్గొన్నారు.



## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

**విశాల భారతి సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కు చెందిన వికలాంగుడైన సమ్మయ్య కూతురు వివాహానికి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ను సహాయం కావాలని కోరిన వెంటనే స్పందించిన అన్నగారు 5వేల రూపాయల నగదు మరియు పట్టుచీర ను కేసీఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య ఆధ్వర్యంలో వారి గృహంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర్గు యాదగిరి, కెసిఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షులు బింగి రాజు, కోట సురేందర్, అమర గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వైద్య, ఆరోగ్య రంగంలో అగ్రగామి తెలంగాణ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు
- 250 మంది గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**పటాన్ చెరు-విశాలభారతి** వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నేను రాను బిడ్డ సర్కారు దవఖానకు అన్న పరిస్థితుల నుండి కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం లభిస్తుందన్న దీమా ప్రజలకు కల్పించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా..13వ రోజైనా బుధవారం రామచంద్రాపురం పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పటాన్ చెరు నియోజకవర్గ స్థాయి తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో వైద్య రంగం బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బస్తీల్లోని ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు గురికాకుండా ఉండేందుకు వారి చింతకే బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడంతో పాటు 55 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ప్రధాన ఆస్పత్రిలో డయాగ్నొస్టిక్ హబుల్ ఏర్పాటు చేసి భారీ ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు సైతం ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహార లోపం ఉండకూడదన్న సమున్నత లక్ష్యంతో దేశంలోని మొట్టమొదటిసారిగా 2800 రూపాయల వ్యయం చేసి ప్రతి గర్భిణీ స్త్రీ కి న్యూట్రిషన్ కిట్ ను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీకి రెండు సార్లు ఈ కిట్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 250 మంది గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. తదనంతరం ఉత్తమ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులకు ఎమ్మెల్యే చేతులుగా అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, కంటి వెలుగు జిల్లా ఇన్చార్జి డాక్టర్ మనోహర్ రెడ్డి, పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలయాలతో ఆధ్యాత్మిక చింతన

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి** ఆలయాలతో ఆధ్యాత్మిక చింతన లభిస్తుందని, భక్తులలో ధార్మిక చింతన పెరిగి మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో సొంత నిధులతో జీర్ణోద్దారణ చేసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాన అర్చకులు నర్సింహాచారి అధ్వర్యంలోఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రారంభించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.బండలగూడ పరిధిలో ఇప్పటివరకు ఐదు ఆలయాలను నిర్మించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం



అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నగేష్ యాదవ్, శ్రీధరాచారి, గొపాల్, కాంతారావు, విజయ్, సురేష్, చంద్రశేఖర్, పద్మ,గోరీ, మేరీ తదితరులు పాల్గొన్నారు.



# థ్యాంక్స్ అన్నా..

- మీ నమ్మకాన్ని నిలబెడతా..పార్టీ ప్రతిష్ట పెంచుతా బండి సంజయ్ ని కలిసిన గోదావరి అంజిరెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి** బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన గోదావరి అంజిరెడ్డి బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ను నగరంలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని సమర్థవంతంగా నిర్వర్తించి, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ, పార్టీ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.



# యువత స్వయంకృషితో ఎదగాలి

- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు-విశాలభారతి** యువత స్వయంకృషితో ఎదగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని డిఫెన్స్ కాలనీలో జానికి శ్రీను ఏర్పాటు చేసిన భవ్య బేకర్స్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం యువతకు అందిస్తున్న సాయాన్ని తీసుకుని ఆర్థికంగా రాణించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో యువతకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, సత్యా నారాయణ, మురళీ, నరేష్,ప్రశాంత్,బాలకృష్ణ, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి
- జయలక్ష్మి నగర్ లో 90 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు-విశాలభారతి** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధులతో పాటు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. కాలనీల మధ్య అంతర్గత రహదారుల నిర్మాణాలతో పాటు ప్రధాన రహదారుల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని సాయి అంబికా కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జేసీ సందడి'

**విశాల భారతి, హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఏపీ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి సందడి చేశారు. టి.టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్, తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి తదితర నాయకులు జేసీకి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జేసీ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో తాజా రాజకీయ పరిణామాలపై నేతలు ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో టి.టీడీపీ అధికార ప్రతినిధి డా.ఏఎస్ రావు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మందూరి సాంబశివరావు, రాజకీయ విశ్లేషకులు చల్లా శ్రీనివాసరావు, పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

# కులవృత్తుల వారికి దరఖాస్తు తేదీని పొడిగించాలి



**విశాలభారతి - భద్రాచలం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారికి ప్రకటించిన లక్ష రూపాయల రుణాల మంజూరు కు ఈనెల 20వ తారీకు చివరి తేదీ అని ప్రకటించారని ఆ తేదీని పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కాపురం సీతారాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారికి లక్ష రూపాయల రుణాలను ఇస్తామని ప్రకటించడం శుభ పరిణామం అని వారు తెలిపారు అదే క్రమంలో ఈనెల 20వ తారీకు చివరి తేదీ అవ్వటం వలన దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బందిగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా కులవృత్తులు చేసుకుంటున్న వారు కులం సర్టిఫికెట్లు ఆదాయం సర్టిఫికెట్లు లేక ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇంకా కులం సర్టిఫికెట్ ఆదాయం సర్టిఫికెట్ సకాలంలో ఇవ్వట్లేదని వారు ఆవేదన చెందారు కులం సర్టిఫికెట్ ఇవ్వాలంటే 15 నుంచి 30 రోజులు పడుతుందని ఎమ్మార్వో కార్యాలయంలో చెప్తున్నారని వారన్నారు పాత కులం సర్టిఫికెట్ ఆదాయం సర్టిఫికెట్ చెల్లవని కొత్తవి కావాలని చెప్తున్నారని దానివలన ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అయినా గాని ఇంకా కులం ఆదాయం సర్టిఫికెట్లు అవ్వలేదని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ కులవృత్తుల వారు తిరుగుతున్నారని దీన్ని గమనంలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జూన్ 20 దరఖాస్తుల చివరి తేదీని పొడిగించాలని తద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని వారన్నారు రాష్ట్రంలో ఉన్న వివిధ మండలాల ఎమ్మార్వోలకు కుల వృత్తుల వారికి కులం ఆదాయం సర్టిఫికెట్లు సత్వరగా ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు

# అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించిన గ్రామ సర్పంచ్

**మోతె - విశాల భారతి:** జయశంకర్ బడిబాట ప్రోగ్రాంలో భాగంగా మండల పరిధిలోని బుర్కచర్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం గ్రామ సర్పంచ్ కరుణ సాగర్ రెడ్డి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం మన ఊరు మనబడి పథకంలో భాగంగా బుర్కచర్ల పాఠశాలలకు కావలసిన మౌలిక వసతులు అన్ని సమకూర్చయింది కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్ తరానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ వెంకన్న, ఉపాధ్యాయులు సిహెచ్ సింహాద్రి,ఎన్. రాము, విజయలక్ష్మి, అరుణ, ఎస్ఎంసి చైర్మన్ కొండ లక్ష్మి, అంగన్వాడి టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు



# దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి**

పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాల జీర్ణోద్దరణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలమణి శ్రీశైలం, మాజీ సర్పంచ్ బూరిగారి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ లు శ్రీశైలం, అంజిరెడ్డి, ఉప సర్పంచ్ శోభ కృష్ణ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



**శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి శంకుస్థాపన..**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మించి తలపెట్టిన శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# 'ఆన్‌లైన్ క్విజ్‌ను విజయవంతానికి వినతి'

**విశాలభారతి - నాగర్‌కర్నూల్:** మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డితో టి.పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్‌రెడ్డి సమావేశం అయ్యారు. నాగర్ కర్నూల్‌లోని ఆయన నివాసంలో నాగంతో రఘువీర్‌రెడ్డి భేటీ అయ్యారు. రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌కు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా రఘువీర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీల విజయవంతానికి అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో జరిగే సమావేశంలో పాల్గొనాలని కోరారు. క్విజ్ పోటీల్లో ఎక్కువమంది యువతీయువకులు పాల్గొనేలా తమవంతు సహకారం అందించాలని నాగం జనార్దన్‌రెడ్డిని రఘువీర్‌రెడ్డి విన్నవించారు.



# పజ్జూరి సత్తెమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మోతె - విశాలభారతి :** సిపిఎం సీనియర్ నాయకురాలు పజ్జూరి సత్తెమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు బుధవారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో పజ్జూరి సత్తెమ్మ సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పజూరి సత్తెమ్మ భర్త భద్రయ్య సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యునిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకునిగా పనిచేసే అనేక గ్రామాల్లో భూమి కూలి ఉద్యమాలను నిర్వహించారని అన్నారు. ఆమె మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా సిపిఎం పార్టీ సానుభూతిపరులు బుర్రాజు లింగయ్య మట్టి పెల్లి గంగయ్య గ్రామ ఉపసర్పంచ్ పజ్జూరి రేణుక శ్రీశైలం సిపిఎం గ్రామ కార్యదర్శి బూడిద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ 'కాకాచాయ్'టీ స్టాల్ ఫుడ్ విల్లా ప్రారంభోత్సవం

**మేడిపల్లి - విశాల భారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్లో బోడుప్పల్ హేమ నగర్ ప్రధాన రహదారిలో "కాకాచాయ్" టీ స్టాల్,"ఊర నాట్" ఫుడ్ విల్లా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొంతర బోయిన మహేశ్వరి కృప సాగర్. ఇతర కార్పొరేటర్ లు బుక్య సుమన్, కొత్త శ్రీవాణి చక్రపాణి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు బొమ్మకు బాలయ్య, చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొని యజమానులు అరవింద్, బాలాజీ,రంజిత్ రెడ్డి,సుంకపల్లి శ్రీనివాస రావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బోడుప్పల్ పరిసర ప్రాంత వినియోగదారులకు స్వచ్ఛమైన, రుచికరమైన,ఆహార పదార్థాలను, అందించేందుకు కాక టీ స్టాల్, ఊర నాట్ . ఫుడ్ విల్లా ను ప్రారంభించామని, అన్నారు.

# బీజేపీలో చేరిన యువత



**మణుగూరు - విశాలభారతి :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై యువకులు బుధవారం నాడు మణుగూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేంద్ర వర ప్రసాద్ పార్టీ పండుగ కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు జాడి దేవేంద్ర వర ప్రసాద్ చేతుల మీదుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన పినపాక నియోజక వర్గ ప్రభారి కృష్ణవేణి మాట్లాడుతూ, మాజీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్యా తారప్రసాద్ ఆద్వర్యంలో ఈ రోజు యువకుల ఆహ్వానించు కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషకరమని, శుభ పరిణామం అని అన్నారు. పినపాక నియోజక వర్గ కన్వీనర్ పున్నాం భిక్షపతి, జిల్లా మహిళా కమిటి అధ్యక్షురాలు చిర్రా సరస్వతి లు మాట్లాడుతూ, పినపాక నియోజక వర్గం లో, కాషాయ జెండా ఎగిరే వరకు విశ్రమించమని నియోజక వర్గంలో కొనసాగే దారుణ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

# రోజురోజుకి దిగజారుతున్న యూనివర్సిటీ ప్రతిష్ట

- ఈడి ఇన్ఫోర్స్మెంట్ దాడులు.
- మీ విద్యార్థుల భవిష్యత్తు ఆగమేగోచరం.
- దశాబ్ది ఉత్సవాల్లో రాజకీయ నాయకుల బిజీ.
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు.






**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి.** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరువు రోజురోజుకి దిగజారిపోతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.రవీందర్ గుప్తా యూనివర్సిటీ ప్రతిష్ట దిగజార్చడానికి ఆజ్యం పోశాడు. వైస్ చాన్సలర్ చేసిన తప్పిదాలతో యూనివర్సిటీ లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది మొదలుకొని ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ సిబ్బంది, వాచ్మెన్లు,తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కరు చేసిన తప్పిదానికి వర్సిటీ మొత్తం ప్రతిష్ట గంగలో కలిసింది. దీనికి తోడు అక్రమ నియామకాలు, పైశాచికం కి ఆశపడి విచ్చలవిడిగా అక్రమ నియమకాలు రవీందర్ గుప్త చేపట్టారు. దీంతో యూనివర్సిటీ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది తమ జీతాలు రాక తలలు పట్టుకుంటున్నారు. ఇదొక రకమైన ఇబ్బందికరమైన విషయమైతే యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు మాత్రం ఆగమ్య గోచరంగా మారింది. ప్రస్తుతం దోస్త్ యాప్ ద్వారా యూనివర్సిటీలో విద్యార్థులను ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకుంటూ అడ్మిషన్లను ప్రారంభించారు. కానీ తెలంగాణ యూనివర్సిటీ పరిస్థితి చూస్తుంటే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తా చేసిన నిర్వాకానికి ఏడి, ఈడి దాడుల సైతం తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నరు. ముఖ్యమైన ఫైల్ అన్ని ఏడి,ఈడి దర్యాప్తు సంస్థలు స్వాధీన పరుచు కున్నారు. గతంలో వీసి రవీందర్ గుప్త రాకముందు నీతూ ప్రసాద్ ఇన్చార్జి వీసిగా పని చేశారు. అప్పటి పరిస్థితుల్లో యూనివర్సిటీ లో ఒక్కరు కూడా ధర్నా చేయలేదు. యూనివర్సిటీలో అన్ని రకాల వ్యవస్థలు అక్రమంగా కొనసాగారు. ఔట్సోర్సింగ్ సిబ్బంది కూడా అప్పట్లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాలేదు. తెలంగాణ యూనివర్సిటీ శాశ్వతంగా వీసి నియామకం చేపట్టినప్పటి నుండి యూనివర్సి టీ వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తా ఆదిలోనే హంస పాదం ఉన్నట్టు ఉమ్మడి జిల్లా లైన కామారెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యేలను మంత్రి ప్రశాంత్ రెడ్డి, సభాపతి పోచారం శ్రీనివాస్రెడ్డి తో కలిపి దాదాపు 9 నుంచి 10 మంది ఎమ్మెల్యేలను కలిసి తెలంగాణ యూనివర్సిటీ వైస్సార్గా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎమ్మెల్యేలను, ఎంపీలను, మంత్రులను కలవడానికి ఏమైనా రాజకీయ నాయకుడా? పార్టీ కార్యకర్తనా? అని అప్పట్లోనే విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. తెలంగాణ యూనివర్సిటీల ఏమైనా సమస్యలు వస్తే రాజకీయపరంగా తనకు అండగా ఉంటారని ఎమ్మెల్యేలు మంత్రులను కలిసినట్లు వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తా అప్పట్లోనే చెప్పినట్టు సమాచారం. అంతే కాకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమింపబడ్డ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఆరుగురు రిజిస్టర్ లను మార్చారు. ఉన్నత విద్యా మండలి, యూనివర్సిటీ వైస్సార్ రవీందర్ గుప్తాకు పచ్చగడ్డి ఇస్తే మండేటట్లుగా పరిస్థితులు వచ్చాయి. ఉన్నత విద్యా మండలి మాట తెలంగాణ వైస్ ఛాన్సలర్ రవీందర్ గుప్తా పెడచెవిన పెడుతూ వస్తుండడంతో ఈసీ మెంబర్ మాటను రవీందర్ గుప్తా బేకార్ చేశారు. ఈసీ వర్సెస్ వీసి అని కథనాలు అనేక దినపత్రికల్లో వచ్చాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరువుతో విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ యూనివర్సిటీ పాలనను గాడిన పెట్టడానికి అసలు ఎక్కడ లోపం ఉందని తెలుసుకోవడానికి ఎడి,ఈడి సోదరులను తెలంగాణ యూనివర్సిటీ పై నిర్వహిస్తున్న ట్లు వినికిడి. చివరికి తెలంగాణ యూనివర్సిటీ లో సమస్యలు తొలుగుతాయా? లేదంటే అలానే ఉంటాయా? ప్రశ్నలు విద్యార్థులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు భయాందోళనకు గురిచేస్తున్నాయి. రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై జోక్యం చేసుకుని చేసుకుని క్యాబినెట్ ర్యాంక్ లో ఉన్న వీసి రవీందర్ గుప్తా పై తెలంగాణ గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ చర్యలు తీసుకుంటే తప్ప విద్యార్థులకు తెలంగాణ యూనివర్సిటీకి మంచి రోజులు రావు.



# పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో కేసీఆర్ విఫలం

**జోగులాంబ-విశాల భారతి:** పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు చిత్తశుద్ధి లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా మానోపాడ్ మండలం మద్దూర్, కొరివిపాడులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వల్ప అస్వస్థతకు గురైతే వైద్య పరీక్షల కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లే కేసీఆర్ కు పేద రోగుల కష్టాలు తెలువయని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందడం ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.పేదలకు ఉచిత వైద్యం రాజ్యాంగ కల్పించిన హక్కు అని తెలిపిన ఆయన కేసీఆర్ కు పేదలంటే చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ తో రైతులను నట్టేటముంచి కేసీఆర్ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం దగ్గర ఉండాల్సిన రెవెన్యూ రికార్డులను ధరణి పేరుతో పూర్తిగా ప్రయివేటు కంపెనీకి అప్పగించి కేసీఆర్ రూ.50 వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు.ధరణి పోర్టల్ నిర్వహించే ప్రవేట్ సంస్థకు కేటీఆర్ తో సంబంధాలు ఉన్నాయన్న ఆయన వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ వస్తే పాలమూరు జిల్లాను అభివృద్ధి చేస్తామని ప్రగల్బాలు పలికిన కేసీఆర్ తెలంగాణ వచ్చినా పాలమూరులో ఎందుకు వలసలు ఆగడంలేదన్నారు. కేసీఆర్ పాలనలో రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగాయని విమర్శించారు.నడిగడ్డ రైతులకు సాగునీరందించడంలో కేసీఆర్ పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు.పాలమూరు ప్రజల పాలిట కేసీఆర్ శనిలా తయారయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.2009 తుంగభద్రా నది వరద బాధితులకు పునరావాసం కల్పించడంలో ఆధిపత్య పార్టీలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

# రైతులకు అండగా నిలుస్తాం



**విశాలభారతి, ఏపీ:** టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల జలాశయం సమస్యలు పరిష్కరించి, వలసలు లేకుండా చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పడమటినాయుడుపల్లి లో రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. సోమశిల హైలెవల్ కాలువ పనులపై చర్చించారు. వరదల సమయంలో డ్యామ్, గోడలు దెబ్బతిన్నా వైసీపీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల జలాశయం సమస్యలు పరిష్కరించి, వలసలు లేకుండా చేస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్, మంత్రి కాకాని గోవర్ధన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఇరిగేషన్ మంత్రిగా అనిల్ కుమార్ సాధించింది ఏమీ లేదని, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోర్టులో ఫైల్స్ దొంగతనం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ మూడో స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని లోకేశ్ ఆరోపించారు.

**నెల్లూరు వైసీపీ నేతలపై విరుచుకుపడ్డ లోకేశ్**

టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా నాయుడుపల్లెలో రైతులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. అనిల్ ఇరిగేషన్ మంత్రిగా జిల్లాలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తిచేయలేదని, వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాణి కూడా విఫలమయ్యారని విమర్శలు గుప్పించారు. కాకాణి కోర్టులో చోరీ కేసు, సీబీఐ ఎంక్వయిరీలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రకృతి వైపరీత్యాల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేదని, ఒక్క సమస్య పరిష్కారించ లేదని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో ఏర్పాటు అయిన వ్యవసాయ పరిశోధన కేంద్రాలు, ప్రస్తుత ప్రభుత్వం కరెంటు బిల్లులు కట్టలేక మూతపడ్డాయన్నారు. హార్టికల్చర్‌ను నెంబర్ వన్‌గా చేస్తామని, రాయలసీమలో ఓ రైతు ఎకరా భూమిలో రూ.కోటి సంపాదించారని తెలిపారు. నకిలీ విత్తనాల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఓ ఎంపీ నకిలీ విత్తనాలు సరఫరా చేసి జేబులు నింపుకున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నకిలీ విత్తనాలని అరికడతామన్నారు. అవసరమైతే పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు. టీడీపీ అధికారంలో వచ్చాక గతంలో రైతుల కోసం అమలు చేసిన ఇన్‌పుట్ సబ్సీడీలన్నీ అమలు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# జగన్.. రాష్ట్రం నీ తాత జాగీరా?

- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**విశాలభారతి, ఏపీ:** మూడు రోజుల పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా కుప్పంలో పర్యటించారు. వైసీపీ నాయకులు ఇష్టారీతిన కుప్పంలో గ్రానైట్‌ను దోచుకుంటున్నారని విమర్శించారు. దోచుకున్నదంతా వెనక్కి రప్పించే బాధ్యత టీడీపీదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై ధ్వజమెత్తారు. జగన్‌లాంటి అవినీతిపరుడు ఎవరూ లేరని బీజేపీ అధ్యక్షుడే చెప్పారు. జగన్‌పై కేంద్రం ఎప్పుడు చర్యలు తీసుకుంటుందో చెప్పాలి. ప్రజా ధనాన్ని దోపిడీ చేసి విదేశాల్లో దాచుకుంటున్నారు. సంపద సృష్టించేది పేదలను ధనికులను చేసేందుకే. పేదలను ధనికులను చేసే కార్యక్రమం చేపడతాం. సంపద సృష్టిస్తే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. నేను ఇల్లు కట్టుకోవడానికి ఎందుకు అనుమతి ఇవ్వట్లేదు? రాష్ట్రం మీ తాత జాగీరా? మీ నాన్న సొత్తా? ఆంధ్రప్రదేశ్ ఐదు కోట్ల మంది ప్రజలది. రౌడీలను ఎక్కడికక్కడ అణగదొక్కుతాం. కుప్పంలో రౌడీయిజం చేస్తూ నాపైనే దాడికి యత్నించారు. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. తప్పుడు కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం: టీడీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఏపీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని అన్నారు. పేదలను ధనికులుగా మార్చడమే టీడీపీ లక్ష్యమని పునరుద్ఘాటించారు. టీడీపీ కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కుప్పంలో పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తున్నామని చెప్పారు. టీడీపీ హయాంలోనే కుప్పం అభివృద్ధి : తెలుగుదేశం పార్టీ హయాంలోనే కుప్పం అభివృద్ధి జరిగిందని చంద్రబాబు అన్నారు. పులివెందులకు సైతం నీళ్లు ఇచ్చిన ఘనత టీడీపీదే గుర్తుచేశారు. కానీ కుప్పంపై వైసీపీ సర్కార్ కక్ష కట్టిందని విమర్శించారు. వైసీపీ ఈ నాలుగేళ్లలో కుప్పంలో ఏ ఒక్క పని చేయలేదని మండిపడ్డారు. కుప్పంను వైసీపీ నేతలు దోచుకుంటున్నారని, వైసీపీ దొంగలను తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రజలదేనని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాగానే పెండింగ్ పనులన్నీ పూర్తిచేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.




# 'కేన్సర్‌పై అవగాహన అవసరం'

**విశాల భారతి, హైదరాబాద్:** కేన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన రావాలని, వ్యాధిని త్వరగా గుర్తించడం ఎంతో ముఖ్యమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నగర అధ్యక్షుడు ఎస్ఎం హుస్సేని ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల కోసం కేన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. కేన్సర్‌వ్యాధులను ముందస్తుగా ఎలా గుర్తించాలనేదానిపై మహిళా ఉద్యోగులకు ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ జయలత, వైద్య సిబ్బంది వివరించారు. వందలాది మంది ఉద్యోగులకు స్క్రీనింగ్ టెస్టులు చేసి, తగు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వాణిజ్యపన్నుల శాఖ డైరెక్టర్ నీతూప్రసాద్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డీఐజీలు ట్వింకిల్ జాన్, సుభాషిణి, పెన్షన్ పేమెంట్ జాయింట్ డైరెక్టర్ వసుంధర, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారి సుబ్బలక్ష్మి, సీమ ముజీబ్, సుజాత, జానకి తదితరులు హాజరై నిర్వాహకులను అభినందించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తమ సంఘం తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గెజిటెడ్అధికారుల సంఘం నేతలు తెలిపారు. బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సీఎం వెంట ఉద్యోగులందరూ ఉంటారని, తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విక్రమ్‌కుమార్, కేఆర్ రాజ్‌కుమార్, వరదరాజు, కుర్రడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శంకర్, ముఖీమ్, శ్రీధర్, కేన్సర్ ఆస్పత్రి సిబ్బంది అరుణజ్యోతి, శివకుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రామరాజ్యం ఏర్పడాలి

- నరేంద్ర మోడీ శ్రీరాములవారి పాలన స్ఫూర్తిగా పరిపాలన చేస్తున్నారు
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప



**సంగారెడ్డి - విశాలభారతి :** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రామాలయం లో శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీరాముడి పాలన స్ఫూర్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశంలో దిగ్విజయంగా తొమ్మిదేళ్లు ముగించుకుని పదో ఏట అడుగు పెట్టారని చెప్పారు. రామ రాజ్యంలో ప్రతి ఒక్కరు ఏ విధంగా అయితే సంతోషంగా ఉండేవారో, మోడీ కూడా చిట్ట చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలన్న లక్ష్యంతో పని చేస్తున్నారని చెప్పారు. ఆనాడు రామరాజ్యం గొప్పతనం ఏ విధంగా అయితే ప్రపంచవ్యాప్తం అయిందో నేడు మోడీ పాలనలో భారత ఖ్యాతి విశ్వ వ్యాప్తంగా వెలుగుతోందని సంగప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సాయిరాం, సంజుపాటిల్, సుధాకర్, బసవరాజ్ , దిగంబర పాటిల్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూటీసీ 2023-25లో 19 టెస్టులు ఆడనున్న టీమిండియా




**హైదరాబాద్ - విశాలభారతి :** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచులో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయిన టీమిండియా.. మరికొన్ని రోజుల్లో డబ్ల్యూటీసీ 202325 పోరును ప్రారంభించనుంది. జులైలో విండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌తో భారత్ డబ్ల్యూటీసీ 202325 మ్యాచ్‌లు మొదలవుతాయి. టీమిండియా మొత్తం 19 టెస్టులు ఆడనుంది. స్వదేశంలో ఇంగ్లాండ్‌తో 5, బంగ్లాదేశ్‌తో 2, న్యూజిలాండ్‌తో 3 టెస్టులు ఆడనుంది. విదేశాల్లో విండీస్‌లో 2, దక్షిణాఫ్రికాలో 2, ఆస్ట్రేలియాతో 5 టెస్టులను టీమిండియా ఆడనుంది.

**డబ్ల్యూటీసీ 2023-25 షెడ్యూల్**

విండీస్‌లో భారత్ జులైలో పర్యటించనున్నది. జులై 1216 తొలి టెస్టు (డొమినికా), జులై 2024 రెండో టెస్టు (ట్రినిడాడ్) రెండు టెస్టు మ్యాచులను ఆడనుంది. సౌతాఫ్రికాలో డిసెంబరు 2023 జనవరి 2024 వరకు 2 టెస్టులను భారత్ ఆడనుంది. భారత్‌లో జనవరి/ఫిబ్రవరి 2024 ఇంగ్లాండ్ పర్యటించనుంది. ఈ సందర్భంగా ఇరుజట్ల మధ్య 5 టెస్టులు జరుగుతాయి. సెప్టెంబరు/అక్టోబరు 2024లో భారత్‌లో బంగ్లాదేశ్ పర్యటనలో 2 టెస్టులు, అక్టోబరు/నవంబరు 2024లో భారత్‌లో న్యూజిలాండ్ పర్యటన సందర్భంగా 3 టెస్టులు ఆడనుంది. అనంతరం ఆస్ట్రేలియాలో భారత్ పర్యటనకు వెళుతోంది. 202425 బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో భాగంగా నవంబర్ 2024జనవరి 2025 మధ్య 5 టెస్ట్ మ్యాచులను ఆడనుంది.

## మణిపూర్ మారణ హోమానికి
# బిజెపి, ఆర్ఎస్ఎస్ లే కారణం






**హైదరాబాద్ - విశాల భారతి :** ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో సుందర విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్లో మణిపూర్ లో మారణ హోమాన్ని అరికట్టాలని, శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య వక్తలుగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ , ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్యలు మాట్లాడారు. మణిపూర్ లో ఆదివాసి తెగలు అయిన కుకి, నాగ,మైతి జరుగుతున్న అల్లర్ల మూలంగా వందలాది మంది చనిపోయారని దీనికి కేంద్రం, ఆ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. గత 40 రోజులుగా జరుగుతున్న మారణ హోమం కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కుకీ, నాగ తెగలు క్రైస్తవ మత ఆచారాలను పాటిస్తారని, మైతి ఆదివాసీలు హిందూ మత ఆచారాలను పాటిస్తారని, దేశంలో ఉన్న ఎవరైనా ఏ మతాన్ని అయినా ఆచరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. కానీ అందరిని సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదన్నారు. కానీ వీరి మధ్య జరుగుతున్న ఆందోళనలకు మతం రంగు పులిమి ఆదివాసి తెగలను అణిచివేయడం, వారి ప్రజాస్వామిక హక్కులను కాలరాయడం బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న ఫాసిస్టు చర్యల్లో భాగమన్నారు. మైతీలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ మే 3న ట్రైబల్స్ ప్రదర్శనలు చేపట్టగా రాష్ట్ర రాజధాని ఇంఫాల్ సహా మైదాన ప్రాంతంలోని ట్రావెల్స్ పై ప్రభుత్వ బలగాలు దాడులు చేసి వంద మందిని చంపారన్నారు. అనేకమంది నిర్వాసితులైనారు. అనేక గ్రామాలు ధ్వంసం అయినాయి కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది. అయితే ఈ నిరసనల్లో చనిపోయిన వారిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేని సింగ్ టెర్రరిస్టు చనిపోయినట్లుగా ప్రకటించడానికి ఖండించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రజల సమస్యలను పక్కనపెట్టి మతాన్ని ఆయుధంగా చేసుకొని ప్రజలను విడదీసి రెచ్చగొడుతుందన్నారు. ఈ చర్యలను ప్రజలు గమనించి వారి బూటకత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. ఈ మరణ హోమాన్ని ఆపడంలో విఫలమైన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ను బర్తరఫ్ చేయాలన్నారు. పరస్పరం చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించి ఆదివాసి తెగల మధ్య వచ్చిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మరణ హోమాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలంతా నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్ష వర్గంగా ముక్తి సత్యం,సువర్ణపాక నాగేశ్వరరావు,గుగులోతు సక్రు లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భుజంగరావు, సారంపల్లి మల్లారెడ్డి,గడ్డం లక్ష్మణ్, ప్రబులింగం ఏఐకేవీఎస్,ప్రసాద్ అన్న ఏఐకేఎంకేఎస్,శ్రీరామ్ నాయక్ ,వి కోటేశ్వరరావు ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రాంబాబు తెలంగాణరైతాంగ సమితి వెంకన్న ఏఐకేఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇదంతా ఎలా జరిగింది.. కవర్‌పేజీపై రష్మిక మందన్నా

ఛలో, గీత గోవిందం సినిమాలతో తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కన్నడ భామ రష్మిక మందన్నా. ఆ తర్వాత అల్లు అర్జున్-సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప.. ది రైజ్‌తో ఇండియావైడ్‌గా మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. హిందీ, మలయాళం, కన్నడలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయిన ఈ భామ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లను పలుకరిస్తుంటుంది.
ఈ నేషనల్ క్రష్ తాజాగా యూరప్ మోస్ట్ పాపులర్ స్టైల్ మ్యాగజైన్ భారతీయ ఎడిషన్ గ్రేజియా కవర్‌పేజీపై మెరిసింది. డిఫరెంట్ కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ అరుదైన అవకాశం రావడం పట్ల సంతోషంలో ఎగిరిగంతేస్తోంది రష్మిక. నేను కొన్ని సార్లు కూర్చుని ఇదంతా ఎలా జరిగింది.. నేను ఇక్కడికి ఎలా వచ్చాను.. ఇదంతా ఎలా సాధ్యమైందనిపిస్తోంది. గ్రేజియా కవర్ గాళ్ కావడం చాలా ప్రత్యేకం.. ధన్యవాదాలు.. నిజంగా కృతజ్ఞతతో..అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పడీ ట్వీట్‌తోపాటు ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.
రష్మిక ప్రస్తుతం తెలుగులో పుష్ప సీక్వెల్ పుష్ప.. ది రూల్‌లో నటిస్తోంది. దీంతోపాటు రెయిన్ బోలో లీడ్ రోల్ పోషిస్తోంది. మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్ యాక్టర్ రణ్ బీర్ కపూర్ టైటిల్ రోల్ పోషిస్తున్న యానిమల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




# గెట్ రెడీ.. ఫహద్ ఫాసిల్ ధూమమ్ సెన్సార్, రిలీజ్ అప్‌డేట్

పుష్ప.. ది రైజ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యాడు మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ (Fahadh Faasil). ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న తాజా చిత్రం ధూమమ్ (Dhoomam). తాజాగా ఈ పాన్ ఇండియా సినిమా సెన్సార్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ధూమమ్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ సర్టిఫికెట్ జారీచేసింది. ఇదే విషయాన్ని స్పెషల్ పోస్టర్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ధూమమ్ చిత్రాన్ని జూన్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రంలో కోలీవుడ్ బ్యూటీ అపర్ణ బాలమురళి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ధూమమ్ ఫస్ట్ లుక్, ట్రైలర్ నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ, అంచనాలు పెంచేస్తున్నాయి.కేజీఎఫ్ లాంటి హిట్ ఫ్రాంచైజీని అందించిన అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ (Hombale Films) ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. ధూమమ్ సినిమాలో అచ్యుత్ కుమార్, వినీత్, జాయ్ మాథ్యూ, దేవ్ మోహన్, అనూ మోహన్, నందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మలయాళంతోపాటు తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌లో.. మనకు థియేటర్లలో వస్తున్న పబ్లిక్ సర్వీస్ యాడ్స్ అందరూ చూసే ఉంటారు. అన్ని థియేటర్లలో.. అన్ని సినిమాలకు, అన్నీ షోలకు ముందు ఈ యాడ్ ప్లే అవుతుంది. ఇదే యాడ్‌ను జనమంతా చూసే విధంగా చేస్తే ఎలా ఉంటుందని టీం హెడ్‌ను అడుగుతున్నాడు ఫహద్ ఫాసిల్.ఆ తర్వాత కొత్త ఫోన్, కొత్త కారు, పెద్ద ఇల్లు.. ఇవన్నీ వాటికి సమాధానం.. అంటున్నాడు. సినిమా ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ చుట్టూ ఉండబోతుందంటూ సస్పెన్స్ లో పెడుతూ కట్ చేసిన ట్రైలర్ సినిమాపై ఆసక్తి రేకెత్తిస్తోంది.




# శ్రీలీల బాక్సాఫీస్ ధమాకా.. ఒక్క రోజే ఆరు సినిమాల ఫస్ట్ లుక్స్

సినీ ఇండస్ట్రీలో ప్రతీయేటా ఎవరో ఒక హీరోయిన్ బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హాట్ టాపిక్‌గా మారుతుంటుంది. ప్రస్తుతం ఆ ట్రెండ్‌నే కొనసాగిస్తోంది శ్రీలీల. పెండ్లి సందD సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన శ్రీలీల ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకునే అవకాశమే లేకుండా పోయింది. గతేడాది ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్టు అందుకుంది. తొలి సినిమాతోనే అగ్ర దర్శకనిర్మాతల దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా శ్రీలీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు మూవీ లవర్స్. ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తోంది శ్రీలీల. ఈ భామ ఖాతాలో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్, బాలకృష్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్న భగవంత్ కేసరి, మహేశ్ బాబు నటిస్తోన్న గుంటూరు కారం, బోయపాటి శ్రీను-రామ్ పోతినేని కాంబోలో వస్తున్న RAPO20, నితిన్ 32 ప్రాజెక్టులున్నాయి. దీంతోపాటు త్రివిక్రమ్-అల్లు అర్జున్ కాంబోలో వస్తున్న ఆహా ఒరిజినల్‌నుంచి శ్రీలీల లుక్ కూడా విడుదలైంది. పంజా వైష్ణవ్ తేజ్ నటిస్తోన్న ఆది కేశవ్‌లో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఇవాళ పుట్టినరోజు కావడంతో ఆయా సినిమాల మేకర్స్ అంతా శ్రీలీల ఫస్ట్ లుక్ లాంఛ్ చేసి.. ఫాలోవర్లు, అభిమానులను ఖుషీ చేస్తున్నారు. శ్రీలీల మరోవైపు VD12లో కూడా నటిస్తోంది. ఇలా ఒకే రోజు బ్యాక్ టు బ్యాక్ ఫస్ట్ లుక్ లాంఛింగ్‌స్‌తో.. ఇటీవల కాలంలో ఎవరూ టచ్ చేయ లేని మార్క్‌ను శ్రీలీల చేరుకుందని స్పష్టమవుతోంది. మొత్తానికి సినిమా సినిమాకు మెస్మరైజింగ్ లుక్స్ తో అదరగొట్టేస్తున్న శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ అందుకోవాలని విష్ చేస్తున్నారు సినీ జనాలు.



# ఆదిపురుష్ ఫీవర్..

## అక్కడ ఒక్కో టికెట్ ధర రూ.2వేలకు పైనే

### మరో రెండు రోజుల్లో విడుదల కాబోతున్న 'ఆదిపురుష్'

సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సినీ ప్రేమికులే కాదు డిస్ట్రిబ్యూటర్లు, థియేటర్ ఓనర్లు కూడా వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. థియేటర్లు నిండుగా కనిపించి దాదాపు రెండు నెలలయింది. ప్రేక్షకులు లేక వెలవెల బోయిన థియేటర్లు ఆదిపురుష్ తో కలకళలాడబోతున్నాయి. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ మొదలవ్వగా టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. కొన్ని చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సినిమా విడుదలకు ముందే అభిమానుల్లో విపరీతమైన బజ్ ఏర్పడింది. కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో.. ఈ పౌరాణిక ఇతిహాసాన్ని పెద్ద తెరపై చూసేందుకు అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పడు ఈ చిత్రానికి సంబంధించిన టికెట్ రేట్లు హాట్ టాపిక్ గా మారాయి. దేశ రాజధాని ఢిల్లీ , ఎన్‌సీఆర్‌లో టికెట్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బుక్ మై షో ప్రకారం.. పీవీఆర్, యాంబియన్స్ వంటి పెద్ద పెద్ద మాల్స్ లో 'ఆదిపురుష్' 2డీ ఫార్మాట్ హిందీ వర్షెన్ టికెట్ ధర రూ.2,200 గా ఉంది. ఇది కాకుండా, పీవీఆర్ : వేగాస్, ద్వారక వంటి థియేటర్లలో ఒక్కో టికెట్ ధర రూ.2,000గా ఉంది. మైథలాజికల్ సినిమాగా రూపొందిన ఈ మూవీలో ప్రభాస్ రాముడి పాత్ర పోషించగా.. కృతీసనన్ సీతగా కనిపించనుంది. లంకాధిపతి రావణాసురుడి పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కనిపించనున్నాడు. ఓంరౌత్ దర్శకుడు. రెట్రో ఫైల్స్, టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాను తెలుగులో పీపుల్ మీడియా సంస్థ రిలీజ్ చేస్తుంది. ఇక ఇప్పటికే అభిషేక్ అగర్వాల్, రణ్ బీర్ కపూర్, మంచు మనోజ్ ఫ్యామిలీ ఇలా పలువురు అనాధ పిల్లల కోసం ఉచితంగా టిక్కెట్లు స్పాన్సర్ చేస్తున్నట్లు వెల్లడించారు.

# అల్లరి నరేష్ పీరియాడిక్ సినిమా..!



ఎన్నో ఏళ్ల తర్వాత నాందితో హిట్టు కొట్టాడు అల్లరోడు. పైగా అది మాములు హిట్టు కాదు. అల్లరోడిని పది కోట్ల హీరోగా నిలబెట్టింది. ఆ తర్వాత వచ్చిన మారేడుమిల్లి కమర్షియల్ గా పెద్దగా సక్సెస్ కాకపోయినా.. ప్రశంసలు మాత్రం కాస్త గట్టిగానే అందుకున్నాడు. అల్లరి నరేష్ కథల ఎంపికలో చేంజెస్ కనిపిస్తున్నాయని అన్నారు. అనుకున్నట్లుగానే ఈ ఏడాది ఉగ్రంతో మరో కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాతో వచ్చాడు. అయితే అలాంటి కంటెంట్ ను మనం ఎన్నో సార్లు చూడటం, స్క్రీన్ ప్లే కూడా మరీ అంత క్రిస్పీగా ఉండకపోవడం, పైగా మితిమీరిన యాక్షన్ ఉండటంతో సినిమాను ప్రేక్షకులు నిర్మొహమాటంగా తిరస్కరించారు. ప్రస్తుతం అల్లరి నరేష్ సభకు నమస్కారం అనే కామెడీ ఎంటర్టైనర్ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే అల్లరినరేష్ కొత్త సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుంది. ఈ సారి అల్లరి నరేష్ పీరియాడిక్ కథను ఎంచుకున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ సినిమా 1990 బ్యాక్ డ్రాప్ లో జరుగనుందట. సోలో బ్రతుకే సో బెటర్ సినిమా ఫేమ్ సుబ్బు ఈ ప్రాజెక్ట్ ను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకంటుందట. వీలైనంత తర్వగా ఈ సినిమాను సెట్స్ మీదకు తీసుకెళ్లేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# విజయ్ దేవరకొండ, పరశురాం సినిమా షురూ



టాలీవుడ్ క్రేజీ కాంబినేషన్ పరశురాం, విజయ్ దేవరకొండ. గీత గోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ ఇద్దరి కాంబోలో సినిమా వస్తున్నట్టు ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. అంతా అనుకున్నట్టుగానే విజయ్‌పరశురాం రెండో సినిమా నేడు పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంఛ్ అయింది. ప్రముఖ ఫైనాన్షియర్ సత్తి రంగయ్య కెమెరా స్విచ్చాన్ చేయగా.. హీరోహీరోయిన్లపై ప్రముఖ నిర్మాత శ్యాం ప్రసాద్ రెడ్డి క్లాప్ కొట్టారు. ముహూర్తపు సన్నివేశానికి గోవర్ధన రావు దేవరకొండ గౌరవ దర్శకత్వం వహించాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ బ్యానర్‌కు ఇది 54వ ప్రాజెక్ట్. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా VD 13గా రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి పూర్తి వివరాలు రాబోయే రోజుల్లో వెల్లడించనుంది దిల్ రాజు టీం. VD 13లో సీతారామం ఫేం మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండ ఇప్పటికే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఖుషిలో నటిస్తున్నాడు. మరోవైపు కాప్ డ్రామా నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో VD 12లో కూడా నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ రెండు చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. గీత గోవిందం తర్వాత విజయ్‌పరశురాం నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.